http://www.agnidharanews.com

# అగ్నిధార

నిజాల నిప్పు కణిక

శుక్రవారం 5 జూన్ 2026

పేజీలు : 5    వెల : 5/-

Published from Peddapalli Ciculated by Hyderabad, , , Sangareddy, jagityala, Rangareddy, Khammam,Medchal Medak Siddipet, Nalgonda, , warangal, Nizamabad

**విలేకరులు కావలెను**

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న అగ్నిధార తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 80088 17828

# కొడంగల్ ఎత్తిపోతల పథకం ద్వారా లక్ష ఎకరాలకు సాగునీరు

- పాలమూరు పర్యటనలో రేవంత్ రెడ్డి
- కాత్రేవుపల్లి ఎత్తిపోతల పథకం పనుల పరిశీలన
- పాలమూరు ప్రాజెక్టుల సందర్శనలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మక్తల్ పర్యటన
- కాత్రేవుపల్లిలోని మక్తల్-నారాయణపేట-కొడంగల్ ఎత్తిపోతల పథకం పనుల పరిశీలన
- సీఎంతో పాటు కర్ణాటక మాజీ మంత్రి బోసురాజు



హైదరాబాద్

మక్తల్ నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకం ద్వారా లక్ష ఎకరాలకు సాగునీరు అందుతుందని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తెలిపారు. భీమా కృష్ణా నదులపై నిర్మించనున్న ప్రాజెక్టు పనుల పురోగతిపై గురువారం ముఖ్యమంత్రి బెంగుళూరు నుంచి నేరుగా మక్తల్ చేరుకోగా ఉత్తమ్ కుమార్ రెడ్డి దామోదర రాజనర్సింహ జూపల్లి కృష్ణారావు వాకిటి శ్రీహరి లకు జిల్లా కలెక్టర్ సిహెచ్ ప్రియాంక ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఇరిగేషన్ ప్రాజెక్టులపై ఫోటో గ్యాలరీని ముఖ్యమంత్రి వీక్షించారు. మక్తల్ నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకం భీమా కృష్ణా నదులపై ప్రతిపాద బ్యారేజీ పనులు పురోగతికి సంబంధించిన ఫోటో ఎగ్జిబిషన్ ప్లాన్ మ్యాప్స్ ద్వారా ముఖ్యమంత్రికి వివరించిన ఇరిగేషన్ అధికారులు పాలమూరు జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టుల స్థితిగతుల పరిశీలనకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టారు. ఉమ్మడి జిల్లాలోని నారాయణపేట-కొడంగల్, పాలమూరు-రంగారెడ్డితో - మిగతా3లో



## ప్రతిపక్షాల సమావేశానికి డీఎంకే దూరం

- 'ఇండి కూటమి'ని వీడుతోందా
- తమిళనాడులో కాంగ్రెస్, టీవీకే పొత్తుతో రగులుతున్న విభేదాలు
- తమ పార్టీ కార్యకర్తల మనోభావాలకు గౌరవం ఇచ్చి సమావేశానికి హాజరు కాబోమని ప్రకటించిన డీఎంకే
- లోక్‌సభలో కాంగ్రెస్ పార్టీకి దూరంగా కూర్చోవడానికి అనుమతించిన సచివాలయం



## ఢిల్లీ అగ్నిప్రమాద భవనంలో అనేక లోపాలు

- ఎమర్జెన్సీ ఎగ్జిట్, వెంటిలేషన్ లేదట!
- మాలవీయా నగర్ అగ్నిప్రమాదంలో వెలుగుచూసిన కీలక విషయాలు
- ప్రమాద సమయంలో మూసి ఉన్న భవనం పైకప్పు




## మోదీ హయాంలో విద్యావ్యవస్థ నాశనం

- నీట్ విద్యార్థిని బలవన్మరణంపై రాహుల్ స్పందన
- పేపర్ లీక్ వివాదాల వల్ల విద్యార్థుల కలలు చెదిరిపోతున్నాయి
- నీట్ విద్యార్థిని మరణం కేవలం బలవన్మరణం కాదు
- అవినీతి, కుప్పకూలిన విద్యావ్యవస్థ చేసిన ఘోరం
- నీట్ విద్యార్థినీ మరణంపై తీవ్రంగా స్పందించిన రాహుల్‌గాంధీ



## నేటి నుంచి భూముల ధరల పెంపు

- తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- భూముల ధరలు ఏరియాను బట్టి 50 నుంచి100 శాతం పెరుగుతాయి
- ప్రైమ్ ఏరియాలో 100 శాతం పెరుగుతాయి
- భూముల వ్యాల్యూ పెరగటంతో రాష్ట్ర ప్రభుత్వానికి రూ.1200 నుంచి రూ.1400 కోట్ల మేర ఆదాయం
- ఇక నుంచి సబ్ రిజిస్ట్రర్లకు ఫుల్ పవర్స్ కట్ చేశాం
- వారికి మినిమమ్ పవర్స్ మాత్రమే ఉంటాయి

## మరోసారి డీలిమిటేషన్ బిల్లు.. డీఎంకే, టీఎంసీ మద్దతు?

- వర్షాకాల సమావేశాల్లో డీలిమిటేషన్ బిల్లును ప్రవేశ పెట్టేందుకు ప్రభుత్వం యోచిస్తోంది.
- దేశంలోని ప్రస్తుతం మారిన రాజకీయ పరిస్థితుల్లో బిల్లు పాస్ అయ్యేందుకు అవకాశాలు
- డీ లిమిటేషన్ పై తమ విధానంలో పునరాలోచన దిశగా డీఎంకే ఉన్నట్లు తెలుస్తోంది.
- జమిలి ఎన్నికల బిల్లును కూడా వీలైనంత త్వరగా ప్రవేశపెట్టి యోచనలో ప్రభుత్వం



## బీజేపీ రాజ్యసభ అభ్యర్థుల జాబితా విడుదల

- ఇటీవలే రాజ్యసభ ఎన్నికల షెడ్యూల్ విడుదలైంది
- జూన్ 18న పెద్దల సభకు ఎన్నికలు జరపనున్నట్లు ఎన్నికల కమిషన్ ప్రకటించింది.
- దేశవ్యాప్తంగా 24 స్థానాలకు ఎన్నికలు జరుగుతుండగా ఏపీలో నాలుగు స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి.



# ఖజానా ఖాళీ



- ప్రతి నెలా దాదాపు రూ.18 వేల నుంచి 20 వేల కోట్ల ఖర్చు..
- తెలంగాణ సర్కార్‌కు ఆర్థిక కష్టాలు కొత్త తలనొప్పులు
- నిధుల లేమితో అభివృద్ధికి అడ్డంకులు
- ఆర్థిక పరిపుష్టికి ఇంకా సమయం పడుతుందని..అప్పటిదాకా కొత్తగా నిధులు ఇవ్వలేమంటూ ఏకంగా ఆర్థిక మంత్రే చేతులెత్తేయడం ఇప్పుడు హాట్ టాపిక్
- ఇలా అయితే ఇక ప్రజల్లోకి వెళ్లేది ఎలా అంటూ ఆందోళన చెందుతున్నారట అధికార పార్టీ ఎమ్మెల్యేలు
- తెలంగాణ సర్కార్ ఆర్థిక పరిస్థితి రోజురోజుకు దిగజారుతోంది
- లోటు బడ్జెట్‌తో ఇబ్బందికర పరిస్థితులు ఉన్నట్లు కాగ్ స్పష్టం

హైదరాబాద్

కాంగ్రెస్ సర్కార్.. తెలంగాణ బండిని నడపలేక దిక్కులు చూస్తోందా? ఏం చేయాలో తోచక ప్రభుత్వ పెద్దలు తలలు పట్టుకుంటున్నారా? తెలంగాణ సర్కార్‌కు ఆర్థిక కష్టాలు కొత్త తలనొప్పులు తెస్తున్నాయా? నిధుల లేమితో అభివృద్ధికి అడ్డంకులు ఏర్పడుతున్నాయా? అంటే అవుననే టాక్ వినిపిస్తోంది. ఏకంగా ఆర్థిక శాఖ మంత్రే ఎమ్మెల్యేలతో ఇటీవల చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. ఆర్థిక పరిపుష్టికి ఇంకా సమయం పడుతుందని..అప్పటిదాకా కొత్తగా నిధులు ఇవ్వలేమంటూ ఏకంగా ఆర్థిక మంత్రే చేతులెత్తేయడం ఇప్పుడు హాట్ టాపిక్ అయింది. ఇలా అయితే ఇక ప్రజల్లోకి వెళ్లేది ఎలా అంటూ ఆందోళన చెందుతున్నారట అధికార పార్టీ ఎమ్మెల్యేలు. - మిగతా3లో



## భారత్‌లో ముగ్గురు ఎబోలా వైరస్

- అనుమానితుల గుర్తింపు
- ఆరోగ్య శాఖ అప్రమత్తం
- కేంద్ర సంస్థల నుంచి అందిన హెచ్చరికల నేపథ్యంలో ఆరోగ్య శాఖ అప్రమత్తం
- ముందు జాగ్రత్త చర్యగా ఆ ముగ్గురు వ్యక్తులను గృహ నిర్బంధంలోనే
- కాంగో, ఉగాండా వంటి ఆఫ్రికా దేశాల్లో ఎబోలా వేగంగా వ్యాపి
- ఈ నేపథ్యంలో భారత ప్రభుత్వం పౌరులకు కీలక అడ్వైజరీ జారీ

## వ్యవసాయ శాఖ ఆస్తుల రక్షణకు ఐఏఎస్‌లతో కమిటీ

- వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- ఎల్- నినో ప్రభావంతో ప్రత్యామ్నాయ పంటల సాగుపై గ్రామసభల్లో రైతులకు అవగాహన కల్పించేలా చర్యలు తీసుకోవాలి
- అన్ని జిల్లాల్లో శాటిలైట్ ఆధారిత పంట వ్యర్థాల కాల్చివేతలపై పర్యవేక్షణ
- కొహెడ అంతర్జాతీయ సమీకృత పండ్ల మార్కెట్ శంకుస్థాపనకు ఏర్పాట్లు వేగవంతం
- తెలంగాణ ఎరువుల పర్యవేక్షణ విధానం దేశానికి ఆదర్శం



హైదరాబాద్

వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొనేందుకు రైతులను ముందుగానే సన్నద్ధం చేయాలని ఉన్నతాధికారులను వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు. గురువారం హైదరాబాద్‌లో వ్యవసాయ, ఉద్యానవన శాఖ ఉన్నతాధికారులతో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమీక్ష నిర్వహించారు. ఎల్- నినో ప్రభావంతో ప్రత్యామ్నాయ పంటల సాగుపై గ్రామసభల్లో రైతులకు అవగాహన కల్పించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. తక్కువ నీటితో పంటల సాగు చేసేలా రైతులను ప్రోత్సహించాలని అధికారులకు స్పష్టం - మిగతా3లో

http://www.agnidharanews.com అగ్నిధార

# భారత్‌లో ముగ్గురు ఎబోలా వైరస్

ప్రపంచవ్యాప్తంగా ఎబోలా ఆందోళనల నేపథ్యంలో భారత్‌లోనూ వైరస్ కలకలం రేపింది. ఛత్తీస్‌గఢ్‌లోని దుర్గ్ జిల్లాలో ఎబోలా వైరస్ అనుమానితులను గుర్తించడంతో ఆరోగ్య శాఖ అప్రమత్తమైంది. కాంగో, ఇథియోపియా, ఉగాండా దేశాల నుంచి ముగ్గురు వ్యక్తులు వచ్చినట్లు జిల్లా కలెక్టర్ అభిజిత్ సింగ్ తెలిపారు. ప్రస్తుతం ఈ ముగ్గురు వ్యక్తుల ఆచూకీని గుర్తింపు, వారి పర్యవేక్షించే ప్రక్రియ కొనసాగుతోంది. కేంద్ర సంస్థల నుంచి అందిన హెచ్చరికల నేపథ్యంలో రాష్ట్ర ఆరోగ్య శాఖ అప్రమత్తమైంది. అయితే, ఇప్పటివరకు వారిలో ఎవరికీ ఎబోలా సోకినట్లు నిర్ధారణ కాలేదని తెలిపింది. ముందు జాగ్రత్త చర్యగా ఆ ముగ్గురు వ్యక్తులను గృహ నిర్బంధంలోనే వైద్య పర్యవేక్షణలో ఉంచినట్లు పేర్కొంది.

**భారత ప్రభుత్వం కీలక అడ్వైజరీ**

ఇదిలా ఉండగా కాంగో, ఉగాండా వంటి ఆఫ్రికా దేశాల్లో ఎబోలా వేగంగా వ్యాపిస్తోంది. ఈ నేపథ్యంలో భారత ప్రభుత్వం పౌరులకు కీలక అడ్వైజరీ జారీ చేసింది. ఎబోలా ప్రభావిత దేశాల్లో ప్రయాణించినా లేదా ఆ దేశాల మీదుగా వచ్చిన ప్రయాణికులు స్వీయ నిర్బంధంలోకి వెళ్లాలని సూచించింది. ఈ మేరకు ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వశాఖ మంగళవారం ఓ ప్రకటన చేసింది. భారత్‌లో ఇప్పటివరకు ఎబోలా కేసులు ఏవీ నిర్ధరణ కాలేదని క్లారిటీ ఇచ్చింది. ఎవరైనా గత 21 రోజుల్లో ఎబోలా ప్రభావిత దేశం నుంచి వచ్చినా, లేదా ఆ దేశం మీదుగా ప్రయాణించినా జ్వరం, కండరాల నొప్పి, తలనొప్పి, వాంతులు, విరేచనాలు వంటి లక్షణాలు కనిపిస్తే స్వీయ నిర్బంధంలోకి వెళ్లాలని చెప్పింది. వెంటనే ఆరోగ్య అధికారులకు సమాచారం అందించాలని పేర్కొంది. ముందస్తు సమాచారంతో మీ ప్రాణాలను కాపాడటంతో పాటు వ్యాధి వ్యాప్తిని కూడా నిరోధించవచ్చని వివరించింది. ఈ సందర్భంగా అధికారుల సాయం కోసం 1075 హెల్ప్‌లైన్ నంబర్‌కు కాల్ చేయాలని వివరించింది.

**ఎయిర్?పోర్టుల్లో కఠిన తనిఖీలు**

అంతేకాకుండా, భద్రత, ముందు జాగ్రత్త చర్యగా ఎబోలా



ప్రభావిత ప్రాంతాల నుంచి వచ్చే ప్రయాణికుల కోసం అన్ని అంతర్జాతీయ విమానాశ్రయాల్లో కఠినమైన తనిఖీలు చేస్తున్నారు. ముఖ్యంగా దిల్లీలోని ఇందిరా గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో కఠిన తనిఖీలు చేపట్టారు. అలాగే సముద్ర ఓడరేవుల వద్ద కఠినమైన నిఘాను కొనసాగిస్తున్నారు. కాంగో, ఉగాండా, దక్షిణ సూడాన్ దేశాలను అధిక ప్రమాదం ఉన్న దేశాలుగా గుర్తించారు. ఈ ప్రాంతాల నుంచి వచ్చే ప్రయాణికులకు థర్మల్ స్క్రీనింగ్, వైద్య పరీక్షలను తప్పనిసరి చేశారు. అంతేకాకుండా, ఎబోలా అనుమానిత కేసులను ఎదుర్కోవడానికి ప్రత్యేక ఐసోలేషన్ వార్డులు, ఆసుపత్రులను సిద్ధం చేశాయి.

మరోవైపు కాంగో జాతీయ ప్రజారోగ్య సంస్థ నివేదిక ప్రకారం దేశంలో ఇప్పటివరకు 363 ఎబోలా కేసులు నమోదయ్యాయి. బుండిబుగ్యో వైరస్ కారణంగా 62 మంది మరణించినట్లు వెల్లడించింది. వ్యాధి సోకిన వారిని కనుగొనడంలో కొంత మెరుగుదల కన్పించినట్లు అధికారులు చెప్పారు. ఉగాండాలో కూడా 15 కేసులు నిర్ధరణ కాగా, ఒకరు మరణించారు. ఆఫ్రికా దేశాల్లో ఎబోలా కేసులు పెరుగుతుండటంతో ప్రపంచవ్యాప్తంగా ఉన్న దేశాలు అప్రమత్తమయ్యాయి. అటు ప్రపంచ ఆరోగ్య సంస్థ (ఔనూ) దీనిని 'అంతర్జాతీయ ప్రజారోగ్య అత్యవసర పరిస్థితి'గా ప్రకటించింది.

ఇదిలా ఉండగా, హైదరాబాద్ శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు వచ్చిన ఓ ప్రయాణికుడికి ఎబోలా వైరస్ హిస్టరీ ఉన్నట్టు గుర్తించారు. సూడాన్ నుంచి శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు చేరుకున్న మహ్మద్ అనే ప్రయాణికుడికి స్క్రీనింగ్ కేంద్రంలో పరీక్షలు నిర్వహించగా అతడికి ఎబోలో వైరస్ హిస్టరీ ఉన్నట్టు గుర్తించారు. వెంటనే అప్రమత్తమైన వైద్యసిబ్బంది, అతన్ని గాంధీ ఆసుపత్రిలోని ఐసోలేషన్ సెంటర్‌కు తరలించారు. శాంపిల్స్ సేకరించి జజవీదీకి పంపించినట్టు గాంధీ ఆసుపత్రి వైద్యులు తెలిపారు.

# ప్రతిపక్షాల సమావేశానికి డీఎంకే దూరం

దిల్లీ వేదికగా జూన్ 8న జరగనున్న 'ఇండి' కూటమి భేటీకి డీఎంకే దూరంగా ఉండనుంది. ప్రతిపక్షాల ఐక్యతను చాటేందుకు ఇండి కూటమి నేతలు జూన్ 8న దేశ రాజధానిలో సమావేశం కానున్నారు. అయితే, తమిళనాడులో ఇటీవల జరిగిన రాజకీయ పరిణామాల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీతో డీఎంకేకు సంబంధాలు క్షీణించాయి. ఫలితంగా ఈ భేటీకి డీఎంకే నేతలు దూరంగా ఉండనున్నారు. ఈ సమావేశంలో సుమారు 17 ప్రతిపక్ష పార్టీలు పాల్గొనే అవకాశం ఉంది. ఈ భేటీలో చట్టసభల లోపల, బయట అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించనున్నారు. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల అనంతరం కాంగ్రెస్ పార్టీ విజయ్ నేతృత్వంలోని టీవీకేతో చేతులు కలపడం డీఎంకేకు ఆగ్రహం తెప్పించింది. ఇరు పార్టీల మధ్య తీవ్ర ఘర్షణ వాతావరణం నెలకొంది. ఈ నేపథ్యంలోనే ఇండి కూటమి భేటీకి, డీఎంకే గైర్హాజరు కావడం ఖాయంగా కనిపిస్తోంది.

మరోవైపు కూటమితో అంటీముట్టనట్లు వ్యవహరిస్తూ వచ్చిన టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీ ఈ సమావేశానికి హాజరవుతారని సమాచారం. ఆమెతో పాటు ఇటీవల దాడికి గురైన టీఎంసీ జాతీయ ప్రధాన కార్యదర్శి అభిషేక్ బెనర్జీ కూడా పాల్గొనే అవకాశం ఉంది. వీరితో పాటు పలు రాష్ట్రాల సీఎంలు, సీనియర్ నేతలు సమావేశానికి హాజరుకానున్నారు.

**'మా కార్యకర్తల మనోభావాలకు గౌరవం ఇచ్చి'**

అయితే, తమిళనాడు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తమకు చేసిన ద్రోహానికి తమ పార్టీ కార్యకర్తలు తీవ్ర మనస్తాపానికి గురయ్యారని డీఎంకే తెలిపింది. "డీఎంకే పార్టీ కార్యకర్తల మనోభావాలను పరిగణనలోకి తీసుకుని, వాటికి గౌరవం ఇస్తున్నాం. ముఖ్యంగా కాంగ్రెస్ పాల్గొంటున్న సమావేశం కావడంతో జూన్ 8న దిల్లీలో జరగనున్న ఇండి కూటమి సమావేశంలో డీఎంకే పాల్గొనదు. అయితే, ఈ సమావేశానికి హాజరుకాకపోయినప్పటికీ, సమావేశంలో పాల్గొనే ఇతర పార్టీలు దేశ శ్రేయస్సుకు సంబంధించిన ఏవైనా అంశాలను ప్రస్తావిస్తే, వాటిపై ఎప్పటిలాగే తన గళాన్ని వినిపిస్తూనే ఉంటుంది" అని డీఎంకే పేర్కొంది.

**ఇకపై మేం ఇండి కూటమిలో భాగస్వాములం కాదు!**

మరోవైపు, తాము ఇకపై ఇండి కూటమిలో భాగస్వాములం



కాదని, అందుకే ఈ సమావేశానికి హాజరుకావడం లేదుని డీఎంకే నాయకుడు టీకేఎస్? ఇళంగోవన్ పేర్కొన్నారు. డీఎంకేతో తమ బంధాన్ని తెంచుకుంటున్నామని కాంగ్రెస్ స్పష్టం చేసిందని వ్యాఖ్యానించారు. ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా తమ కార్యకర్తలు తీవ్రంగా శ్రమించారని తెలిపారు.

"తాము టీవీకేతో కలిసి ముందుకు సాగుతున్నామని, స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో కూడా టీవీకేతోనే కలిసి పోటీ చేస్తామని కాంగ్రెస్ ప్రకటించింది. దీని అర్థం వారు ఇకపై మాతో లేరని. అలాంటప్పుడు మేము ఇండి కూటమిలో ఎలా కొనసాగగలం? అందుకే మేము ఈ సమావేశానికి వెళ్లడం లేదు. కూటమిలో భాగంగా పోటీ చేసి గెలిచిన ఐదుగురు ఎమ్మెల్యేలు వారి వెంట ఉన్నారు. మేం వారికి ఒక రాజ్యసభ స్థానాన్ని కూడా కేటాయించాం. ఇన్ని చేసిన తర్వాత కూడా, ఆ ఎమ్మెల్యేలు కనీసం వచ్చి మా నాయకుడికి కృతజ్ఞతలు కూడా తెలుపలేదు. తాము టీవీకేతో వెళ్తున్నామని, ఇకపై డీఎంకేతో తమకు పొత్తు లేదని వారు ప్రకటించారు. సహజంగానే, ఇది మా కార్యకర్తల మనసులను తీవ్రంగా గాయపరిచింది. వారి గెలుపు కోసం మా కార్యకర్తలు ఎంతో కష్టపడి పనిచేశారు. 28 నియోజకవర్గాల్లో వారు కాంగ్రెస్ అభ్యర్థుల కోసం శ్రమించారు. అందుకే మేం సమావేశంలో పాల్గొనం. అసలు ఇండి కూటమిలోని ఎన్ని పార్టీలు ఈ సమావేశంలో పాల్గొంటాయో వేచి చూద్దాం" అని ఇళంగోవన్ పేర్కొన్నారు.

**లోక్‌సభలో కాంగ్రెస్ పార్టీకి దూరంగా కూర్చోవనున్న డీఎంకే!**

ఇదిలా ఉండగా, లోక్‌సభలో కాంగ్రెస్ పార్టీకి దూరంగా కూర్చోవడానికి డీఎంకేకు అనుమతి లభించింది. ఈ మేరకు లోక్‌సభ సచివాలయం నుంచి అనుమతి లభించినట్లు అధికార వర్గాలు తెలిపాయి. తమిళనాడులో విజయ్ సారథ్యంలోని టీవీకే ప్రభుత్వంలో కాంగ్రెస్ భాగస్వామి కావటంతో డీఎంకే ఈ నిర్ణయం తీసుకుంది. తమిళనాడులో కాంగ్రెస్ తమ మిత్రపక్షం కానందున లోక్‌సభలో తమ ఎంపీల సీటింగ్‌ను మార్చాలని గతనెలలోనే లోక్‌సభ సెక్రటేరియట్‌ను డీఎంకే కోరింది.

# మోదీ హయాంలో విద్యావ్యవస్థ నాశనం

నీట్ విద్యార్థిని బలవన్మరణంపై లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. పదేపదే జరుగుతున్న పేపర్ లీక్ వివాదాల వల్ల విద్యార్థుల కలలు చెదిరిపోతున్నాయని మండిపడ్డారు. మోదీ హయాంలో నాశనమైన విద్యా వ్యవస్థకు భారతదేశ యువ తరం మూల్యం చెల్లిస్తోందని పేర్కొన్నారు. మధ్యప్రదేశ్‌లోని మౌగంజ్ జిల్లాకు చెందిన ఆకాంక్ష అనే నీట్ అభ్యర్థిని నీట్ అక్రమాలపై మానసికంగా ఒత్తిడికి గురై నాగపూర్‌లో బలవన్మరణానికి పాల్పడినట్లు మీడియాలో వచ్చిన కథనాలపై రాహుల్ సామాజిక మాధ్యమం ఎక్స్‌లో ఓ పోస్టు పెట్టారు. "ఆకాంక్ష డాక్టర్ అయ్యి సమాజానికి సేవ చేయాలని ఆశపడింది. ఓ సాధారణ రైతు అయిన ఆమె తండ్రి, కుమార్తె కలను నిజం చేయడానికి కిసాన్ క్రెడిట్ కార్డ్ ద్వారా 3లక్షల అప్పు తీసుకున్నారు. నాగపూర్‌లో ఆమె శిక్షణ తరగతులకు వెళ్లేందుకు వీలుగా తండ్రి వంటవాడిగా ఉద్యోగం చేశారు. ఓ తండ్రిగా ఆయన చేయగలిగినదంతా చేశారు, కానీ నీట్ పేపర్ లీక్ కారణంగా పరీక్ష రద్దయింది. పరీక్ష రద్దు కావటాన్ని తట్టుకోలేక ఆకాంక్ష బలవన్మరణానికి పాల్పడింది. ఆకాంక్ష మరణం కేవలం బలవన్మరణం కాదు, అది ప్రధాని మోదీ హయాంలో అవినీతి, కుప్పకూలిన విద్యావ్యవస్థ చేసిన ఘోర పాపం. ఇక ధర్మేంద్ర ప్రధాన్ విషయానికొస్తే? ఆయన ఈనాటికీ తన పదవిలో గట్టిగా పాతుకుపోయి ఉన్నారు. అవే పాత కమిటీలు, బదిలీలు, విచారణలు. సంస్కరణలు లేవు న్యాయం లేదు." ఇదిలా ఉండగా, పేపర్ లీక్ ఆరోపణల నేపథ్యంలో మే 3న నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్?టీఏ) నిర్వహించాల్సిన నీట్ (యూజీ) 2026 పరీక్షను మే 12న రద్దు చేశారు. దీంతో దేశంలోని పలు ప్రాంతాల్లో విద్యార్థి సంఘాల తీవ్ర నిరసన వ్యక్తం చేశాయి. ఈ ఆరోపణలపై స్పందించిన ప్రతిపక్షాలు కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని డిమాండ్? చేశాయి. అయితే, నీట్? పరీక్షను తిరిగి జూన్ 21న మరోసారి నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు. మరోవైపు, ఈ వ్యవహారంలో సీబీఐ అధికారులు ఇప్పటివరకు 13 మందిని అరెస్టు చేశారు. తాజాగా ఈ కేసుకు సంబంధించి ఐదుగురి నిందితులకు జూన్ 2 వరకు ఉన్న కస్టడీని 15 వరకు పొడిగిస్తూ మంగళవారం దిల్లీ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఈ కేసులో నిందితులుగా ఉన్న మంగీలాల్ ఖటిక్, వికాస్ బివాల్, దినేశ్ బివాల్, యశ్ యాదవ్, ధనుంజయ్ లోఖండేల జ్యుడిషియల్ కస్టడీని పొడిగించాలని కోరుతూ సీబీఐ అభ్యర్థనను ప్రత్యేక న్యాయమూర్తి జస్టిస్ అజయ్ గుప్తా అంగీకరిస్తూ తీర్పును వెలువరించారు. మరోవైపు, నీట్ యూజీ పునఃపరీక్షకు చదువుకోవడానికి పుస్తకాలు కావాలని కోరుతూ, పేపర్ లీక్ నిందితుడు యశ్ యాదవ్ దాఖలు చేసి న దరఖాస్తును మంగళవారం రౌస్ అవెన్యూ కోర్టు అనుమతించింది. ఈ మేరకు నిందితుడి తరఫు న్యాయవాది పేర్కొన్నారు.

**ప్రధాన సూత్రధారి నివాసం కూల్చివేత**

ఇక, నీట్-యూజీ పేపర్ లీకేజీ కేసులో ప్రధాన సూత్రధారిగా ఉన్న రిటైర్డ్ ప్రొఫెసర్ పీవీ కులకర్ణి నివాసంపై మహారాష్ట్ర మున్సిపల్ అధికారులు చర్యలు చేపట్టారు. బీడ్‌లోని షాహునగర్‌లో గతంలో తన పూర్వీకులు ఉన్న ఇంటి స్థలంలో నాలుగంతస్తుల భవనాన్ని నిర్మిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. అయితే, ఇటీవల పేపర్‌లీక్ వ్యవహారం వెలుగు చూసిన నేపథ్యంలో ఆ కట్టడంపై స్థానిక మునిసిపల్ అధికారులు దృష్టి సారించి సర్వే నిర్వహించగా, అక్రమంగా నిర్మాణాలు చేపడుతున్నట్లు గుర్తించారు. ఈ క్రమంలో ఆయనకు నోటీసులు జారీ చేశారు. అనంతరం బుల్డోజర్‌తో ఆ ఆక్రమణలను తొలగించారు.

## మరోసారి డీలిమిటేషన్ బిల్లు.. డీఎంకే, టీఎంసీ మద్దతు?



**ఢిల్లీ:** పార్లమెంట్ ముందుకు మరోసారి డీలిమిటేషన్ బిల్లు వచ్చే అవకాశం ఉంది. దేశంలోని ప్రస్తుతం మారిన రాజకీయ పరిస్థితుల్లో బిల్లు పాస్ అయ్యేందుకు అవకాశాలు ఉన్నాయి. వర్షాకాల సమావేశాల్లో డీలిమిటేషన్ బిల్లును ప్రవేశ పెట్టేందుకు ప్రభుత్వం యోచిస్తోంది. ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాల తర్వాత రాజకీయ సమీకరణాలు మారాయి. డీ లిమిటేషన్ పై తమ విధానంలో పునరాలోచన దిశగా డీఎంకే ఉన్నట్లు తెలుస్తోంది. తమిళనాడు రాష్ట్ర ప్రయోజనాలే తమకు ముఖ్యమని, తమ ప్రాతినిధ్యం తగ్గకుండా ఉంటే వ్యతిరేకించాల్సిన అవసరం లేదని డీఎంకె వర్గాలు అంటున్నాయి. డీఎంకే నేతలతో అంతర్గతంగా కేంద్ర ప్రభుత్వ పెద్దలు చర్చిస్తున్నట్లు తెలుస్తోంది. గతంలో వాజ్‌పేయీ మంత్రివర్గంలో డీఎంకే భాగస్వామిగా ఉంది. తమిళనాడులో డీఎంకేకు కాంగ్రెస్ పార్టీ గుడ్‌బై చెప్పడంతో పరిణామాలు మారాయి. డీ లిమిటేషన్ బిల్లుకు పలువురు టీఎంసీ ఎంపీలు కూడా సహకరించే అవకాశం ఉంది. డీఎంకే, టీఎంసీ పార్టీలకు లోక్ సభలో 50 మంది ఎంపీలు ఉన్నారు. దేశవ్యాప్తంగా 50 శాతం లోక్ సభ, 50 శాతం అసెంబ్లీ సీట్లు పెంచేలా డీ లిమిటేషన్ బిల్లును రూపొందించారు. గత ప్రత్యేక సమావేశాల్లో 54 ఓట్ల తేడాతో బిల్లు వీగిపోయింది. జమిలి ఎన్నికల బిల్లును కూడా వీలైనంత త్వరగా ప్రవేశపెట్టి యోచనలో ప్రభుత్వం ఉంది. వర్షాకాల సమావేశాల తొలి వారంలో జేపీసీ నివేదికను వన్ నేషన్ వన్ ఎలక్షన్ కమిటీ ప్రవేశపెట్టనుంది. రెండు దశల్లో దేశవ్యాప్తంగా ఎన్నికలు నిర్వహించేలా ప్రతిపాదనలు ఉన్నాయి

## బీజేపీ రాజ్యసభ అభ్యర్థుల జాబితా విడుదల

ఢిల్లీ: బీజేపీ రాజ్యసభ సభ్యుల జాబితాను విడుదల చేసింది. మధ్యప్రదేశ్ నుంచి తరుణ్ చుగ్, రజనీష్ అగర్వాల్, గుజరాత్ నుంచి రాజుభాయ్ శుక్లా, ముకేశ్ భాయ్ రత్వ, మాన్సింగ్, జితేంద్ర మేక్జి భాయ్, మణిపూర్ నుంచి శారదా దేవి, రాజస్థాన్ నుంచి ఆల్క గుర్జర్, సతీష్ పునియా ,ఒడిశా నుంచి దేభాషిస్ సమంతరే, లు పోటీ చేయనున్నట్లు పార్టీ ప్రకటించింది. కాగా ఇటీవలే రాజ్యసభ ఎన్నికల షెడ్యూల్ విడుదలైంది. జూన్ 18న పెద్దల సభకు ఎన్నికలు జరపనున్నట్లు ఎన్నికల కమిషన్ ప్రకటించింది. అదే రోజున ఫలితాలుంటాయి. దేశవ్యాప్తంగా 24 స్థానాలకు ఎన్నికలు జరుగుతుండగా ఏపీలో నాలుగు స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి.నామినేషన్ దాఖలుకు జూన్ 8 చివరితేదీ కాగా జూన్ 9న నామినేషన్ల పరిశీలన ఉంటుంది. జూన్ 11 వరకూ విత్‌డ్రాకు సమయముంటుంది. జూన్ 20తో ఎన్నికల ప్రక్రియ ముగుస్తోంది

## దిల్లీ అగ్నిప్రమాద భవనంలో అనేక లోపాలు



దిల్లీ మాలవీయ నగర్‌లో జరిగిన అగ్నిప్రమాదం దర్యాప్తులో పలు కీలక విషయాలు వెలుగుచూశాయి. మంటలు చెలరేగినప్పుడు భవనం పైకప్పు మార్గం మూసి ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ఈ కారణంగానే లోపల ఉన్నవారు ప్రాణాలతో తప్పించుకునేందుకు అవకాశం లేకుండా పోయిందని దర్యాప్తు అధికారులు వెల్లడించారు. ఇంకా అనేక లోపాలను కూడా అధికారులు గుర్తించారు. అధికార వర్గాల సమాచారం ప్రకారం, ఘటన జరిగిన తర్వాత పోలీసులు గెస్ట్ హౌస్‌లోని గదుల్లో సోదాలు నిర్వహించి దాదాపు 50 నుంచి 60 మొబైల్ ఫోన్‌లను స్వాధీనం చేసుకున్నారు. ఈ సోదాల్లో సుమారు 30 పాస్‌పోర్ట్‌లను కూడా స్వాధీనం చేసుకున్నారు.

**దట్టమైన పొగ, ఊపిరాడకపోవడం వల్లే అత్యధిక మరణాలు**

ఇదిలా ఉండగా, దర్యాప్తు సమయంలో భవనం భద్రతా, మౌలిక సదుపాయాల్లో అనేక తీవ్రమైన లోపాలను కూడా అధికారులు గుర్తించారు. భవనం కిటికీలు, గ్లాసులు పూర్తిగా మూసివేసి ఉన్నాయని, ఫలితంగా పొగ బయటకు వెళ్లేందుకు ఎలాంటి మార్గం లేకుండా పోయిందని అధికార వర్గాలు తెలిపాయి. ఈ అగ్నిప్రమాదంలో భవనంలోని మూడో అంతస్తు, బేస్‌మెంట్‌లో ఉన్నవారు ఎక్కువగా ప్రాణాలు కోల్పోయినట్టు అధికారులు తెలిపారు. దట్టమైన పొగ వల్ల ఊపిరి ఆడకనే అత్యధిక మరణాలు సంభవించినట్లు పేర్కొన్నారు. ఆ భవనంలో సరైన వెంటిలేషన్ ఏర్పాట్లు లేవని, ఎమర్జెన్సీ ఎగ్జిట్? గేటు కూడా లేదని దర్యాప్తులో వెల్లడైంది. ఈ లోపాల కారణంగా పొగ భవనం అంతటా వేగంగా వ్యాపించిందని, తరలింపు ప్రయత్నాలకు తీవ్ర ఆటంకం కలిగించిందని పేర్కొంది. మంటలను అదుపులోకి తెచ్చిన తర్వాత కూడా గెస్ట్ హౌస్‌లోని గదులు అత్యంత వేడిగా ఉన్నాయని, ఇది మంటల తీవ్రతను సూచిస్తోందని తెలిపాయి. ఈ ఘటనకు ప్రత్యక్ష సాక్షిగా భావిస్తున్న కేసర్ సింగ్ కోసం పోలీసులు తీవ్రంగా గాలిస్తున్నారు.

**చట్టవిరుద్ధంగా హోటల్‌లో అదనపు అంతస్తులు నిర్మించిన యజమాని**

మరోవైపు ఈ ఘటనపై దర్యాప్తు ముమ్మరం చేసిన దిల్లీ పోలీసులు మొత్తం 10 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. పరారీలో ఉన్న హోటల్ మేనేజర్ జై మిశ్రాను పట్టుకునేందుకు 5 బృందాలు గాలిస్తుండగా మిగిలిన 5 బృందాలు ఇతర కోణాల్లో విచారణ జరుపుతున్నాయి. బుధవారం హోటల్ యజమాని లవ్‌కేశ్ శర్మ అరెస్టుకు ముందు దేశం విడిచి పారిపోకుండా ఆయనతో పాటు ఆయన భార్యపై ముందస్తు చర్యగా పోలీసులు లుక్ ఔట్ సర్క్యులర్ జారీ చేశారు. మొదట 2 అంతస్తులతో మాత్రమే హోటల్ ప్రారంభించిన యజమాని, ఆ తర్వాత చట్టవిరుద్ధంగా అదనంగా మరో రెండున్నర అంతస్తులను నిర్మించినట్లు విచారణలో తేలింది. మరోవైపు ఇప్పటివరకు ఐదుగురు మృతులను గుర్తించారు దర్యాప్తు అధికారులు. మిగిలిన బాధితుల గుర్తింపు ప్రక్రియ ఇంకా కొనసాగుతోందని తెలిపారు. వారిని గుర్తించేందుకు పోస్ట్‌మార్టం పరీక్షలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. మృతుల శరీరాలపై తీవ్రమైన కాలిన గాయాలు లేవని చెప్పాయి. ఘటనా స్థలంలో లభ్యమైన పాస్‌పోర్టుల ఆధారంగా విదేశీయుల గుర్తింపు ప్రక్రియను చేపట్టారు. ఆ గెస్ట్ హౌస్‌లో బస చేస్తున్న విదేశీయుల్లో అధిక శాతం మంది వైద్య వీసాలపై భారతదేశానికి వచ్చినట్లు తెలుస్తోంది. ఆ గెస్ట్ హౌస్‌లో ప్రతి నెలా సుమారు 80 మంది విదేశీయులు బస చేసేవారని తెలిపాయి. నిబంధనల ప్రకారం, విదేశీ అతిథుల కోసం సి-ఫారమ్‌లను క్రమం తప్పకుండా నింపి ఫారిన్ రీజినల్ రిజిస్ట్రేషన్ ఆఫీస్ (ఫ్రీ==ూ)కు సమర్పించేవారు. సమర్పించిన తర్వాత, విదేశీయుల వివరాలు దిల్లీ పోలీసు వ్యవస్థలో కూడా నమోదు చేస్తారు. దిల్లీలోని మాలవీయ నగర్‌లో జరిగిన ఘోర అగ్నిప్రమాదంలో 21 మంది మరణించారు. వారిలో 11 మంది విదేశీయులు ఉన్నారు. రక్షించిన 58 మందిలో 35 మంది చికిత్స పొందుతున్నారు. 19 మంది పరిస్థితి అత్యంత విషమంగా ఉంది.

# ఖజానా ఖాళీ...

-మొదటిపేజీ తరువాయి

తెలంగాణ సర్కార్ ఆర్థిక పరిస్థితి రోజురోజుకు దిగజారుతోంది. అవును. కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ ఇచ్చిన రిపోర్ట్ ఇదే స్పష్టం చేస్తోంది. లోటు బడ్జెట్‌తో ఇబ్బందికర పరిస్థితులు ఉన్నట్లు కాగ్ స్పష్టం చేసింది. హామీల అమలుకు ఆర్థిక స్థితి అడ్డంకిగా మారుతోంది. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ అనేక హామీలు ఇస్తే..వాటిని అమలు చేయడం ఇప్పుడు సర్కార్‌కు సవాల్‌గా మారింది. బడ్జెట్ అంచనాలకు..వాస్తవాలకు పొంతన లేని పరిస్థితి. ప్రతి నెల రాష్ట్ర ప్రభుత్వానికి 100 రూపాయలు ఆదాయం వస్తే దాదాపు 108 రూపాయలు ఖర్చు అవుతుంది. దీని కోసం ప్రతినెల అప్పులు చేయాల్సి వస్తోంది. దీంతో కేవలం రెండున్నర ఏళ్లలోనే 4.14 లక్షల కోట్ల అప్పులను తెచ్చింది సర్కార్. గతంలో ఉన్న అప్పులకు..అసలు, వడ్డీలు కట్టలేక నడ్డి విరుగుతుంటే..మూలిగే నక్క మీద తాటి పండు పడ్డట్లుగా కొత్తగా అవుతున్న లక్షల కోట్ల అప్పులు రేవంత్ ప్రభుత్వానికి గుదిబండగా మారాయి. అటు సంక్షేమాన్ని.. ఇటు అభివృద్ధిని పరుగులు పెట్టించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరాటపడుతుంటే..రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మాత్రం అగమ్యగోచరంగా మారుతోంది. దీంతో ఇచ్చిన హామీలను అమలు చేయడంతో పాటు?కొత్త కొత్త పనులు, ప్రాజెక్టులు, అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేస్తూ సర్కార్ ముందుకెళ్తోంది. వాస్తవంగా ప్రతి నెల జీతాలు, పెన్షన్లు, అసలు, వడ్డీల చెల్లింపు, ఉద్యోగుల పెండింగ్ బకాయిలు, ఇతర చెల్లింపులు అన్ని దాదాపు 18 వేల నుంచి 20 వేల కోట్ల వరకు ఖర్చవుతుంది. కానీ వాస్తవ రాబడి మాత్రం కేవలం 16 నుంచి 18 వేల కోట్లలోపే ఉంటుంది. అంటే దాదాపు ప్రతి నెల సగటున రూ.2,250 కోట్ల లోటు సర్కార్‌కు సవాల్ గా మారుతోంది. ప్రభుత్వం శక్తికి మించి కార్యక్రమాల అమలుకు, కొత్త అభివృద్ధి పనులను చేపట్టడం.. ఉట్టికెగరలేనమ్మ స్వర్గానికి నిచ్చెన వేసిందన్నట్లుగా తయారైంది పరిస్థితి. ఇటీవల రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్కతో వివిధ జిల్లాలకు చెందిన ఎమ్మెల్యేలు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై భట్టి చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఆరు నెలలకో, సంవత్సరానికో పరిస్థితి కుదుట పడుతుందని భట్టి తేల్చి చెప్పడంతో ఎమ్మెల్యేల గొంతులో పచ్చి వెలక్కాయ పడ్డట్లయింది. ప్రభుత్వం ఎప్పుడు ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతుందో? ఖజానా ఎప్పుడు కళకళలాడుతుందో? అప్పులు తీసుకునే అవసరం తగ్గుతుందో లేదో అనేది చూడాలి.

# కొండాపూర్ కిమ్స్ వైద్యులు ఘనత

## అరుదైన లాపరోస్కోపిక్ విప్పల్ సర్జరీ సక్సెస్




గతంలో పాంక్రియాటిక్ శస్త్రచికిత్స జరిగిన వ్యక్తికే అరుదైన లాపరోస్కోపిక్ విప్పుల్ సర్జరీని కొండాపూర్? కిమ్స్ హాస్పిటల్స్ వైద్యులు విజయవంతంగా నిర్వహించారు. ఈ సర్జరీకు సంబంధించిన వివరాలను శస్త్రచికిత్స చేసిన కన్సల్టెంట్ సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డా.సీ.హెచ్.నవీన్ కుమార్ తెలిపారు.

**మరో శస్త్రచికిత్స అవసరమైంది :** హైదరాబాద్ నగరానికి చెందిన ఓ 52 ఏళ్ల మహిళ గతంలో క్రానిక్ కాల్సిఫిక్ ప్యాంక్రియాటిటిస్‌కు ఓపెన్ శస్త్రచికిత్స చేయించుకున్నారని నవీన్? కుమార్ పేర్కొన్నారు. అదే రోగికి ఇప్పుడు లాపరోస్కోపిక్ విప్పుల్ సర్జరీ చేసి ప్రాణాలు కాపాడామని ఆయన వెల్లడించారు. రోగి అప్పటికే లేటరల్ ప్యాంక్రియాటికోజెజునోస్టమీ శస్త్రచికిత్స చేయించుకున్నారని చెప్పారు. అయితే ఆమె పచ్చకామెర్లు (జాండిస్), వాంతులతో ఆసుపత్రికి వచ్చినట్లు తెలిపారు. సమగ్ర వైద్య పరీక్షల అనంతరం, ప్యాంక్రియాస్‌లో మిగిలిన రాళ్లు (రిమ్నెంట్ ప్యాంక్రియాటిక్ స్టోన్స్) డ్యూడెనమ్‌లో అడ్డంకిగా (డ్యూడెనల్ అబ్స్ట్రక్షన్) ఉన్నట్లు వైద్యులు గుర్తించారని అన్నారు. దీనితో మరొక శస్త్రచికిత్స అవసరమైందని వివరించారు.

**ఆ సమస్యలు ఉండటంతో మరింత క్లిష్టం**

గతంలో నిర్వహించిన ఓపెన్ శస్త్రచికిత్స కారణంగా శరీర నిర్మాణంలో మార్పులు రావడం, అంటుకునే కణజాలం (అడ్హీజన్స్) ఏర్పడటం వంటి సమస్యలు ఉన్నాయని ఆయన తెలిపారు. దీంతో ఈ శస్త్రచికిత్స అత్యంత క్లిష్టంగా మారిందని వెల్లడించారు. అయినప్పటికీ మినిమల్లి ఇన్వేసివ్ విధానాన్ని ఎంచుకున్నామని అన్నారు. లాపరోస్కోపిక్ విప్పుల్ శస్త్రచికిత్స (ప్యాంక్రియాటోడ్యూడెనెక్టమీ)ను విజయవంతంగా పూర్తి చేసినట్లు తెలిపారు.

**కొత్త విధానంలో రీకన్స్ట్రక్షన్**

మునుపటి ప్యాంక్రియాటిక్ శస్త్రచికిత్సలు చేసిన రోగుల్లో తిరిగి లాపరోస్కోపిక్ విప్పుల్ శస్త్రచికిత్స చేయడం అత్యంత అరుదైన విషయమని ఆయన అన్నారు. శరీర నిర్మాణంలో మార్పులు, అంటుకునే కణజాలం, శస్త్రచికిత్స మార్గాల మార్పులు వంటి కారణాల వల్ల ఇలాంటి శస్త్రచికిత్సలు చాలా సవాలుగా ఉంటాయని చెప్పారు. ఈ సందర్భంలో, రోగి శరీర నిర్మాణానికి అనుగుణంగా గ్యాస్ట్రోఇంటెస్టినల్ కంటిన్యూయిటీని కొనసాగించేందుకు వైద్యులు ఒక కొత్త విధానంలో రీకన్స్ట్రక్షన్ చేపట్టారని వివరించారు. ఈ నూతన విధానమే శస్త్రచికిత్స విజయవంతం కావడంలో కీలక పాత్ర పోషించిందని వెల్లడించారు.

**తిరిగి ఆపరేషన్ చేయడం చాలా అరుదు**


గతంలో నిర్వహించిన ఓపెన్ ప్యాంక్రియాటిక్ శస్త్రచికిత్స తరువాత లాపరోస్కోపిక్ విధానంలో తిరిగి ఆపరేషన్ చేయడం చాలా అరుదైనదిగా అభివర్ణించారు. దీనికి ఖచ్చితమైన ప్రణాళిక, ఉన్నత స్థాయి నైపుణ్యం అవసరమని ఆయన అన్నారు. ఆపరేషన్ సమయంలో తక్షణ నిర్ణయాలు అవసరం అని తెలిపారు.

**ఈ శస్త్రచికిత్స విజయం అత్యంత అరుదు**

శస్త్రచికిత్స అనంతరం రోగి ఆరోగ్యంగా కోలుకొన్నారని డా.నవీన్ కుమార్ అన్నారు. వారం రోజుల్లోనే డిశ్చార్జ్ అయ్యారని తెలిపారు. ప్రస్తుతం ఆమె స్థితి స్థిరంగా ఉందని చెప్పారు. ఫాలోఅప్‌లో బాగానే ఉన్నట్లు వెల్లడించారు. మొదటగా శస్త్రచికిత్స చేసిన రోగిలో లాపరోస్కోపిక్ విప్పుల్ శస్త్రచికిత్స విజయవంతంగా నిర్వహించిన ఈ ఘటన చాలా అరుదైనదిగా ఆయన పేర్కొన్నారు. ఇది మినిమల్లి ఇన్వేసివ్ గ్యాస్ట్రోఇంటెస్టినల్ శస్త్రచికిత్సల్లో సాధించిన పురోగతిని ప్రతిబింబిస్తోందని వెల్లడించారు.

# భద్రాచలం మన్యానికి ముప్పు ఎంత?'

పోలవరం ప్రాజెక్టు ద్వారా గోదావరీ తీర ప్రాంతమైన భద్రాచలం మన్యానికి ముప్పు పొంచి ఉంది. ఈ విషయాన్ని అధికారికంగా వెల్లడించకున్నా పోలవరం ప్రాజెక్టుకు సంబంధించి ఫుల్? రిజర్వాయర్ ట్యాంక్? లెవల్? (ఎఫ్?ఆర్?ఎల్) ఒకవేళ నీటి నిల్వ ద్వారా అవగతమవుతోంది. ప్రస్తుతం ఎఫ్?ఆర్?ఎల్? 135 అడుగులు (41.15 మీటర్లు) మేర ఉన్న సందర్భంలో వాటిల్లే నష్టాల గురించి సర్వే పనులు కొనసాగుతున్నాయి. ఒకవేళ (45.72 మీటర్లు) అంటే 150 అడుగుల వరకు ఎఫ్ఆర్?ఎల్? ఉంటే సంభవించే నష్టాల గురించి కూడా అధికారులు పరిశీలిస్తున్నారు. అయితే ఈ విషయమై బీఆర్?ఎస్? నేత హరీశ్?రావు కూడా పోలవరం ప్రాజెక్టు అథారిటీ సీఈవోకు లేఖ రాశారు.



**కమిటీ ద్వారా పర్యవేక్షణ**

ప్రాజెక్టులో ఎఫ్?ఆర్?ఎల్ స్థాయి 150 అడుగులకు చేరిందంటే భద్రాచలం దగ్గర సాధారణ రోజుల్లో కూడా 43 అడుగుల వరకు వరద ప్రవాహం పారుతుంటుంది. అంటే ఈ ఎత్తులో నీరు ప్రవహిస్తున్నప్పుడు మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేస్తారు. ఇప్పుడు ఇదే సమస్య సర్వత్రా కలవర పరుస్తోంది. దీంతో ప్రత్యేకంగా ఓ కమిటీని నియమించి పోలవరం వరదను పర్యవేక్షించనున్నారు. ఈ బృందం క్షేత్రస్థాయిలో పర్యటించి, వరద గురించి సర్కారుకు నివేదికలు పంపనుంది.

**అప్పుడు వానొస్తే పరిస్థితేంటి?**

ప్రాజెక్టులో నీటి నిల్వ 150 అడుగుల మేర ఉన్నప్పుడు వానలు కురిస్తే అధిక ప్రాంతాలపై ముంపు ప్రభావం ఉంటుందని అధికారులు భావిస్తున్నారు. ఈ సందర్భంలో రామాలయం మెట్ల దాకా నీరు ప్రవహించే ప్రమాదముందని చెబుతున్నారు. రాబోయే ఏడాది వరకు పోలవరం ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేసే దిశగా ఆంధ్రప్రదేశ్? సర్కారు ముందుకెళ్తోంది. అయితే, అనంతరం చోటుచేసుకునే పరిణామాలు ఎలా ఉండబోతున్నాయన్నదే అంతుపట్టడం లేదు. భద్రాచలం, అశ్వాపురం, బూర్గంపాడు మండలాలతో పాటు పరిసర ప్రాంతాల్లోనూ అధికారులు పర్యటించారు. దీనికి సంబంధించి ఇప్పటికే ప్రభుత్వానికి నివేదికను సమర్పించనున్నారు.

**బాధితులకు పరిహారం అందించాలి**

ఈ సమస్యను పరిష్కరించాలంటూ బీఆర్?ఎస్? నేత హరీశ్?రావు ప్రాజెక్ట్ అథారిటీ సీఈవోకు లేఖ రాశారు. పోలవరం పూర్తయితే భద్రాచలం పట్టణానికి నిత్యం జలగండమేనని హరీశ్‌రావు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ఆటంకం గ్రామాలకే పరిమితం కాలేదనీ, పరిశ్రమలకూ బ్యాక్‌వాటర్ ముప్పు ఉందన్నారు. ముంపు బాధితులకు పరిహారం అందించి పునరావాసం కల్పించాలన్నారు. భద్రాచలం వద్ద తక్షణమే కరకట్టల నిర్మాణం చేయాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. భద్రాచలంలోనే పోలవరం అథారిటీ ప్రత్యేక కార్యాలయం ఏర్పాటు చేయాలని కూడా ఆయన సూచించారు. ప్రస్తుతం భద్రాచలంలో పర్యటిస్తున్న పోలవరం ప్రాజెక్ట్ అథారిటీ బృందం అధికారులకు పినపాక, భద్రాచలం బీఆర్ఎస్ నాయకులు ఆ లేఖను అందజేశారు.

**ఓట్లు తొలిగే అవకాశం**

2014లో రాష్ట్రాల విభజన సమయంలో ముంపు పేరిట పూర్తిగా ఐదు మండలాలు పాక్షికంగా రెండు మండలాలను ఏపీలో విలీనం చేయడంతో ఈ ప్రాంత స్వరూపం భౌగోళికంగా మారిపోయింది. భద్రాచలం శివారు పరిధికి సంబంధించిన రాజుపేటకాలనీ, శ్రీరాం నగర్? కాలనీలో కొంత భాగం పోలవరం జిల్లాలోని ఎటపాక మండలంలో కలిసిపోయాయి. అయితే ఈ ప్రాంతంలో ఉండే జనాభాలో కొందరికి రెండు రాష్ట్రాల్లో ఓటర్లుగా నమోదయ్యారు. ఓటర్ల ముమ్మర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో వందల సంఖ్యలో ఓటర్లు భద్రాచలం జాబితా నుంచి వైదొలిగే వీలుంది.

**70 వేల కుటుంబాలు ఏపీకి**

భద్రాచలం నియోజకవర్గానికి చెందిన కూనవరం, చింతూరు, వరరామచంద్రాపురం, ఎటపాక (భద్రాచలం రూరల్?) మండలాలు ప్రస్తుతం పోలవరం జిల్లాలో విలీనమయ్యాయి. వేలేరుపాడు, కుక్కునూరు మండలాలు సైతం పోలవరం నియోజకవర్గంలో కలిసిపోయాయి. వీటితో పాటు బూర్గంపాడు మండలంలోని పలు గ్రామాలు చేరిపోయాయి. దీంతో పోలవరం ప్రాజెక్టు ద్వారా ఉమ్మడి ఖమ్మం జిల్లాకు సంబంధించిన 70 వేల కుటుంబాలు ఆంధ్రప్రదేశ్?లో కలిసిపోయాయి.

**ప్రత్యామ్నాయంగా వీటిని చేపడితే**

పోలవరం ప్రాజెక్టు ద్వారా సంభవించే ముప్పును నివారించేందుకు చర్యలు చేపట్టాలి.

భద్రాచలం నుంచి పినపాక నియోజకవర్గాల మధ్య ఉన్న గోదావరి వరద తట్టుకునేందుకుగానూ కరకట్టలు కట్టాలి. ఇప్పటికే ఉన్న వాటి ఎత్తును పెంచాలి.

వర్షాకాలంలో స్లూయిస్?ల దగ్గర వరద నీరు ప్రవహించదు. ఈ సమయంలో మోటార్ల ద్వారా నీటిని తోడేయాలి.

లోతట్టు ప్రాంత ప్రజలను మెరకకు తరలించి వారికి కాలనీలు నిర్మించాలి.

ఎక్కువగా పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేయాలి.

రహదారులపై ప్రవహించే వాగులపైన చప్టాలు నిర్మించాలి. వంతెనలు ఏర్పాటు చేయాలి. అవసరమైన చోట రోడ్ల ఎత్తును పెంచాలి.

## కొడంగల్ ఎత్తిపోతల పథకం ద్వారా లక్ష ఎకరాలకు సాగునీరు

-మొదటిపేజీ తరువాయి

పాటు పెండింగ్ ప్రాజెక్టుల పనులను క్షేత్రస్థాయిలో పరిశీస్తున్నారు. ఉమ్మడి జిల్లాలోని ప్రాజెక్టులపై అధికారులతో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించనున్నారు. రేపు పీఆర్ఎల్ఐ ప్రాజెక్టులోని ప్యాకేజీలను పరిశీలించుకుంటూ వచ్చిన అనంతరం జడ్చర్లలో భారీ బహిరంగ సభలో పాల్గొనున్నారు.

**బ్యారేజీలపై ఏర్పాటు చేసిన ఫొటో గ్యాలరీ**

ఉమ్మడి పాలమూరు జిల్లా ప్రాజెక్టులను క్షేత్రస్థాయిలో సందర్శించి పనుల పురోగతిని పరిశీలించేందుకు సీఎం రేవంత్ పాలమూరు జిల్లాలో పర్యటిస్తున్నారు. ఇవాళ, రేపు మొత్తం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా పర్యటిస్తూ ఎత్తిపోతల పథకాలు, రిజర్వాయర్లు, పంప్ హౌస్‌లను పరిశీలిస్తున్నారు. మధ్యాహ్నం నారాయణ పేట జిల్లా మక్తల్ కు హెలికాప్టర్ ద్వారా చేరుకున్న సీఎం కొడంగల్ - నారాయణపేట ప్రాజెక్టుపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. అనంతరం కోయిల్ సాగర్ ప్రాజెక్టు, కృష్ణా, భీమా నదులపై ప్రతిపాదిత బ్రిడ్జి కమ్ బ్యారేజీలు ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టును ఏరియల్ వ్యూ ద్వారా పరిశీలించారు. పాలమూరు ప్రాజెక్టుల సందర్శనలో భాగంగా ముఖ్యమంత్రి, మంత్రులు కాట్రావుపల్లిలో ఎత్తిపోతల పథకం, ప్రతిపాదిత బ్యారేజీలపై ఏర్పాటు చేసిన ఫొటో గ్యాలరీ వీక్షించారు. సీఎంతో పాటు కర్ణాటక మాజీ మంత్రి బోసురాజు కూడా మక్తల్ చేరుకున్నారు. సాయంత్రం జోగులాంబ గద్వాల జిల్లాకు చేరుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ధరూర్ మండలం గుడ్డందొడ్డి హెలిప్యాడ్ చేరుకున్నారు. గుడ్డందొడ్డి రిజర్వాయర్, జవహర్ లాల్ నెహ్రూ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం ఫేజ్-1 ను పరిశీలించారు. గుడ్డందొడ్డి రిజర్వాయర్ ప్రస్తుత సామర్థ్యం 1.5 టీఎంసీలు కాగా 15 టీఎంసీలకు పెంచాలని ప్రతిపాదన సాధ్యాసాధ్యాలపై పరిశీలించారు. నెట్టెంపాడు ఫేజ్-1 పంప్ హౌస్ పరిశీలన, ఫొటో ఎగ్జిబిషన్ వీక్షించారు. పాలమూరు ప్రాజెక్టుల పరిస్థితి, నీటి నిల్వ సామర్థ్యంపై వీడియో ప్రదర్శించారు.

**సోమశిలలోనే సీఎం బస**

ఆ తర్వాత హెలికాప్టర్ ద్వారా బయలుదేరి సాయంత్రం 6 గంటలకు నాగర్ కర్నూలు జిల్లా కొల్లాపూర్ నియోజకవర్గంలోని సోమశిలకు చేరుకున్నారు. అక్కడి మృగవాణి రిసార్ట్ రివర్ ఫ్రంట్ లో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని అన్ని ప్రధాన సాగునీటి ప్రాజెక్టులపై ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. కొల్లాపూర్‌లోని సోమశిలలోనే సీఎం బస చేయనున్నారు.

**రేపటి పర్యటన వివరాలు**

రేపు కొల్లాపూర్ మండలంలోని ఎల్లూరు పంప్ హౌస్‌కు సీఎం చేరుకుంటారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలోని ప్యాకేజీ-3 హెడ్ రెగ్యులేటర్ ప్యాకేజీ-2 నార్లాపూర్ రిజర్వాయర్ ప్యాకేజీ-1 డెలివరీ సిస్టర్న్, కల్వకుర్తి ఎత్తిపోతల పథకం లిఫ్ట్-1 పంప్ హౌస్?లను పరిశీలిస్తారు. నాగర్ కర్నూల్ జిల్లా వట్టెం రిజర్వాయర్ పరిశీలన అనంతరం మహబూబ్ నగర్ జిల్లా భూత్పూర్ మండలంలోని కొత్తూరు హెలిప్యాడ్ కు చేరుకుంటారు. అనంతరం పీఆర్ఎల్?ఐలోని కరివెన రిజర్వాయర్ ప్యాకేజీ-14, 15 పనులను పరిశీలిస్తారు. జడ్చర్ల మండలం ఉద్దండాపూర్ హెలిప్యాడ్ కు చేరుకుంటారు. అక్కడ ప్యాకేజీ 17, 18 పనుల పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకుంటారు. అనంతరం జడ్చర్లలో నిర్వహించే బహిరంగ సభలో పాల్గొని ప్రసంగిస్తారు.

## వ్యవసాయ శాఖ ఆస్తుల రక్షణకు ఐఏఎస్‌లతో కమిటీ

-మొదటిపేజీ తరువాయి

చేశారు. పంట వ్యర్థాలను కాల్చడంపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. అందుకోసం అన్ని జిల్లాల్లో శాటిలైట్ ఆధారిత పంట వ్యర్థాల కాల్చివేతలపై పర్యవేక్షణ చేస్తున్నట్లు చెప్పారు. వీటిని నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని వారిని హెచ్చరించారు.

కొహెడ అంతర్జాతీయ సమీకృత పండ్ల మార్కెట్ శంకుస్థాపనకు ఏర్పాట్లు వేగవంతం చేసినట్లు చెప్పారు. రూ. 2,284.32 కోట్లతో కొహెడలో అంతర్జాతీయ పండ్ల మార్కెట్ నిర్మాణం చేస్తున్నట్లు వివరించారు. జూన్ 6వ తేదీన సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన జరుగుతుందన్నారు. ఇక వ్యవసాయశాఖకు చెందిన ఖాళీ భూముల పరిరక్షణకు ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తామన్నారు. ఈ ఆస్తుల రక్షణ కోసం ఐఏఎస్ అధికారులతో ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. ఖాళీ స్థలాల్లో ప్లాంటేషన్ లేదా లీజు ద్వారా ఆదాయం సమీకరణ చేయాలని మంత్రి పొంగులేటి సూచించారు.

తెలంగాణ ప్రభుత్వానికి చెందిన ఫెర్టిలైజర్ యాప్‌కు కేంద్ర ప్రభుత్వం మరోసారి ప్రశంసలు కురిపించిందని చెప్పారు. తెలంగాణ ఎరువుల పర్యవేక్షణ విధానం దేశానికి ఆదర్శంగా నిలిచిందని పేర్కొన్నారు. కేంద్ర ఫెర్టిలైజర్ యాప్ అమలుకు తెలంగాణను పైలట్ రాష్ట్రంగా ఎంపిక చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. యాప్ సమర్థ అమలుకు రాష్ట్రానికి ప్రోత్సాహకాలు అందిస్తామని కేంద్రం హామీ ఇచ్చిందని మంత్రి పొంగులేటి గుర్తు చేశారు. జూన్ 4, 6, 8, 10 తేదీల్లో రాష్ట్రవ్యాప్తంగా గ్రామసభలు నిర్వహించాలని ఉన్నతాధికారులను మంత్రి ఆదేశించారు. రైతులకు క్షేత్రస్థాయిలో వ్యవసాయ విస్తరణ సిబ్బంది సేవలు అందించాలని వారికి మంత్రి పొంగులేటి సూచించారు.

## నేటి నుంచి భూముల ధరల పెంపు



**హైదరాబాద్** మార్కెట్ వ్యాల్యూ ప్రకారం భూముల ధరలు శుక్రవారం నుంచి పెరుగుతాయని తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. భూముల ధరలు ఏరియాను బట్టి 50 నుంచి100 శాతం పెరుగుతాయని తెలిపారు. ప్రైమ్ ఏరియాలో 100 శాతం పెరుగుతాయన్నారు.

గురువారం హైదరాబాద్‌లోని సచివాలయంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి విలేకర్లతో మాట్లాడారు. భూముల వ్యాల్యూ పెరగటంతో రాష్ట్ర ప్రభుత్వానికి రూ.1200 నుంచి రూ.1400 కోట్ల మేర ఆదాయం వస్తుందని చెప్పారు. హయ్యర్ సైడ్ ఏరియాలు శేరిలింగంపల్లి, రాజేందర్ నగర్, ఖాజాగూడ తదితర ప్రాంతాల్లో రిజిస్ట్రేషన్ ఛార్జీలు పెరగవన్నారు. ఆయా ప్రాంతాల్లో ఛార్జీలు పెంచే ఆలోచన ప్రభుత్వానికి లేదని తెలిపారు. ఇక నుంచి సబ్ రిజిస్ట్రర్లకు ఫుల్ పవర్స్ కట్ చేశామని.. వారికి మినిమమ్ పవర్స్ మాత్రమే ఉంటాయని మంత్రి పొంగులేటి వివరించారు. భూ సేకరణ సమయంలో ప్రభుత్వానికి కొంత నష్టం జరిగిందన్నారు. కానీ రైతులకు మాత్రం లాభం జరుగుతుందన్నారు. ఇన్నర్ సైడ్ ఎకరం కనీసం రూ.15 లక్షలు ఉందని చెప్పారు. లోయర్ సైడ్ ఏమైనా పొరపాటు జరిగితే మార్పులు చేర్పులు ఉంటాయని చెప్పారు. హయ్యర్ సైడ్ మాత్రం మార్పులు ఉండవన్నారు. సమస్యలు ఉంటే.. హెల్ప్ డెస్క్ ఫోన్ నెంబర్ ఏర్పాటు చేస్తామని పబ్లిక్‌కు ఆయన సూచించారు. త్వరలో తహసీల్దార్ల బదిలీలు ఉంటాయని చెప్పారు. ఫ్యూచర్ సిటీని రద్దు చేసి అవకాశమే లేదని స్పష్టం చేశారు. రెవెన్యూ విషయంలో.. తెలంగాణను మిగతా రాష్ట్రాలు మోడల్‌గా తీసుకుంటున్నాయని గుర్తు చేశారు. ఏడాదిన్నరలో 90 శాతం గ్రామాల సర్వే పూర్తవుతుందని ధీమా వ్యక్తం చేశారు. రెవెన్యూలో అవినీతి లేకుండా చర్యలు చేపట్టామని పేర్కొన్నారు. ఆ క్రమంలోనే అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) ట్రాప్‌లు అధికంగా జరుగుతున్నాయని స్పష్టం చేశారు. తాను వచ్చాక ఏసీబీ ట్రాప్ అయిన ఫైల్స్ అన్ని క్లియర్ చేశానని తెలిపారు. గత ప్రభుత్వంలో మూడేళ్లు రెవెన్యూ ఫైల్స్ పెండింగ్‌లో ఉన్నాయని గుర్తు చేశారు. కానీ తాను వచ్చిన మూడు నెలల్లోనే 3,500 రెవెన్యూ ఫైల్స్ క్లియర్ చేశానని వివరించారు. అసెంబ్లీలో పెండింగ్‌లో ఉన్న 10 ఏళ్ల ఫైల్స్ ఆరు నెలల్లోనే క్లియర్ చేసినట్లు చెప్పారు. తనకు ఏ శాఖ కేటాయించినా.. కళ్లు మూసుకొని పని చేస్తానని పేర్కొన్నారు. ప్రజలకు, ప్రభుత్వానికి మంచి జరిగే ఏ పని చేయడానికైనా తాను భయపడనని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కుండబద్దలు కొట్టారు. ఇప్పటి వరకు ఇందిరమ్మ ఇండ్లకు రూ. 7 వేల కోట్లు చెల్లించామని చెప్పారు. రాష్ట్రంలో పాడి ప్రోక్యూర్‌మెంట్ 90 శాతం పూర్తయిందన్నారు. అసైన్డ్ భూములకు పాలసీ తీసుక వస్తామని స్పష్టం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో అసైన్డ్ భూములకు రిజిస్ట్రేషన్లు జరిగినవని పేర్కొన్నారు. తమ ప్రభుత్వం వాటిని నిషేధిత జాబితా (ప్రొహిబిటెడ్ లిస్ట్)లో చేర్చిందని మంత్రి పొంగులేటి వివరించారు.

## సంపాదకీయం

# నై.. నై.. రుతుపవనాలు


దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక వంటిది. నైరుతి రుతుపవన కాలం.జూన్ 1వ తేదీ వచ్చింది అంటే చాలు, కేరళ తీరాన్ని వర్షాలు పలకరిస్తాయి. తద్వారా దేశవ్యాప్తంగా వ్యవసాయ పనులు ఊపందుకుంటాయని అందరూ ఆశిస్తారు. అయితే 2026 సీజన్‌లో నైరుతి రుతుపవనాల రాక కోసం కొంత జాప్యం చోటు చేసుకుంది. ముందుగా అంచనా వేసినట్టుగా జూన్ 1న ఇవి కేరళను తాకలేకపోయాయి. వాతావరణ పరిస్థితుల అనుకూలించకపోవడంతో ఇవి ప్రస్తుతం ఉన్నచోటే స్తబ్ధుగా నిలిచిపోయాయి. సాధారణంగా జూన్ 1వ తేదీ నాటికి కేరళ తీరాన్ని తాకాల్సిన రుతుపవనాలు, ఈ సారి ఆ లక్ష్యాన్ని చేరుకోవడంలో విఫలమయ్యాయి. ప్రస్తుతం ఇవి మార్గమధ్యలో నిలిచిపోయాయని భారత్ వాతావరణ శాఖ, ప్రైవేటు వాతావరణ సంస్థ స్కైమెట్ ధ్రువీకరించాయి. రుతుపవనాల ద్రోణి కదలికలు మందగించడమే దీనికి ప్రధాన కారణం. పూర్తిగా వ్యవసాయిక దేశం అయిన భారత్ లో వర్షాలే ఆధారం. ఎంతలా అంటే దేశ జీడీపీని ప్రభావితం చేసేటంతలా. గ్రామీణ ప్రాంతాలు దేశంలో నూటికి డెబ్బై శాతం ఉన్నాయి. దాంతో దేశ జాతీయ స్థూల ఆదాయం వృద్ధి చెందాలీ అంటే గ్రామీణ భారతం పచ్చగా ఉండాలి. అది ఎపుడు సాధ్యపడుతుంది అంటే భారీగా సమాయనుకూలంగా వానలు పడి పంటలు పండినపుడు. దేశంలో ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ 1న మొదలవుతుంది. కానీ దేశంలో అగ్రికల్చర్ ఇయర్ మాత్రం జూన్ లో స్టార్ట్ అవుతుంది. దానికి కారణం నైరుతు రుతు పవనాల రాక. ఈ రుతు పవనాలు ఎంత తొందరగా వస్తే అంత సంబరంగా ఏరువాక స్టార్ట్ అవుతుంది. దాంతో రైతాంగం సైతం సంబరాలు చేసుకుంటుంది. కానీ ఈసారి పరిస్థితి చూస్తే నైరుతి నై నై అంటోంది: సకాలంలో నైరుతి రుతు పవనాలు దేశంలోకి ప్రవేశించడం అంటే మే నెలాఖరు అన్న మాట. ఈ మేరకు భారత వాతావరణ విభాగం ఐఎండీ అయితే మొదట చెప్పింది మే 26న నైరుతి దేశంలో ఎంట్రీ ఇస్తుందని. కానీ ఆ డేట్ తప్పింది. ఆ తరువాత మే 30, 31 తేదీలు అన్నా కూడా అదీ జరగలేదు. జూన్ 1 లేదా 3 అని చెప్పినా ఇపుడు ఆ డేటూ మారింది. లేటెస్ట్ డేట్ ఏంటి అంటే జూన్ 8 తరువాత అని అంటున్నారు. అయితే అది కూడా అంత కన్ ఫర్మ్ అవునా కాదా అన్నది ఒక పెద్ద డౌట్. మరో వైపు చూస్తే ఈసారి నైరుతి ఆగమనం లేట్ అయినా వానలు కూడా చాలా తక్కువ పడతాయని దానికి కారణం నైరుతి బలహీనంగా ఉందని. ఈ వార్తలు అయితే రైతాంగాన్ని కాదు దేశ ఆర్థిక నిపుణులను కూడా షాక్ కి గురి చేస్తున్నాయి. ఈసారి వానలు తక్కువ పడితే ఆ ప్రతికూల పరిస్థితి ఎలా ఉంటుంది అనే అంతా ఆలోచిస్తున్నారు. ఈసారి తేలిక పాటి వానలే పడతాయంటే వ్యవసాయం సంగతి ఏమిటి అన్నది కూడా మరో చింతగా మారుతోంది. భారత్ లో నైరుతి ఎంట్రీకి గేట్ వే కేరళం రాష్ట్రం. అక్కడ నుంచే మెల్లగా దేశంలోకి ప్రవేశించి మొత్తం దేశమంతా కొద్ది కాలంలోనే సర్దుకుని భారీ వానలు కురుస్తాయి. అలా వర్షాకాలం సీజన్ స్టార్ట్ అయి సెప్టెంబర్ నెలాఖరు వరకూ కొనసాగుతుంది. అయితే ప్రస్తుతం కేరళంలో కొన్ని ప్రంతాలలో వర్షాలు పడుతున్నాయి కానీ నైరుతి ఆరంభ సూచిన అది కాదని ఐఎండీ చెబుతోంది. నైరుతి రాకను గుర్తించాలంటే కొన్ని ప్రమాణాలు ఉన్నాయి. కేరళంలోని ఈ సీజన్ లో ఏకంగా అరవై శాతం పైగా వానలు పడితే నైరుతి ఎంటర్ అయినట్లుగా భావిస్తారు. అలాగే అరేబియా సముద్రం నుంచి పశ్చిమ దిశగా వీచే గాలులు ఆ నిర్దిష్ట వేగాన్ని అందుకోవాల్సి ఉంటుంది. ఆ మీదట ఆయా ప్రాంతమంతా తగినన్ని మేఘాలు విస్తరించి ఉండాలి. ఇవన్నీ నైరుతి రుతు పవనాల ఆగమాన్ని సూచిస్తాయి. ప్రస్తుతం అయితే కేరళం రాష్ట్రంలో కొన్ని చోట్ల వానలు పడుతున్నాయి. మేఘాలు విస్తరించి కూడా ఉన్నాయి. కానీ అసలైన ప్రమాణం అయిన అరేబియా సముద్రం నుంచి గాలులు వీయడం లేదని ఐఎండీ సైంటిస్టూ చెబుతున్నారు . ఈ మూడు ఒకేసారి కలసి ఉంటేనే నైరుతి పవనాల సీజన్ స్టార్ట్ అయినట్లు. అపుడు వర్షాకాలం వచ్చినట్లుగా చెబుతారు. ఇక ఈసారి పూర్తి స్థాయి వానలు కురిసే అవకాశాలు కూడా తక్కువ అని వాతావరణ నిపుణులు చెబుతున్నారు. దానికి ఎల్ నినో ప్రభావం కారణం అని స్పష్టం చేస్తున్నారు. దాని వల్ల గత ఏడాది కంటే ఈసారి తక్కువ వానలు పడతాయని వాటితోనే సర్దుకోవాల్సి ఉంటుందని అంటున్నారు. నైరుతి రుతు పవనాలు ఆలస్యమైనా లేదా ఎంట్రీ ఇచ్చినా బలహీనం కావడం వెనక ఎల్ నినో ప్రభావం గట్టిగా ఉంటుందని అంటున్నారు. ఈ విధంగా వర్షాభావ పరిస్థితులు కనుక ఉంటే ఇది దేశ ఆర్థిక వ్యవస్థ మీద కూడా పెను ప్రభావం చూపిస్తుందని అంటున్నారు. ఈ జాప్యాన్ని ప్రధాన కారణం ఏంటంటే... అరేబియా సముద్రం, బంగాళాఖాతంలో ఏర్పడిన పరిస్థితులే. ఈ రెండు కూడా రుతుపవనాల పురోగతికి ఆటంకం కలిగిస్తున్నాయి. పశ్చిమ దిశ నుంచి వీచే గాలులు రుతుపవనాలను కేరళ తీరం వైపు నెట్టడంలో సహాయపడాలి కానీ ప్రస్తుతం గాలి దిశ, వేగం ఇందుకు అనుకూలంగా లేవు. అయితే ఈ ఆలస్యానికి రాబోయే ఎల్‌నినో ప్రభావానికి ఎలాంటి సంబంధం లేదని స్కైమెట్ వాతావరణ, వాతావరణ మార్పుల విభాగంలో వైఎస్ ప్రెసిడెంట్ మహేష్ స్పష్టం చేశారు. రుతుపవనాలు కేవలం భారత్ పరిసరాల్లోని వాతావరణ వ్యవస్థలపైనే ఆధారపడి కేవలం భారత్ పరిసరాల్లోని వాతావరణ వ్యవస్థపైనే ఆధారపడి ఉంటాయని ఆయన వివరించారు. కేరళలోని రుతుపవనాలు ప్రవేశించాయని చెప్పడానికి కొన్ని కచ్చితమైన నియమాలు ఉన్నాయి. అవి పూర్తి అయితేనే అధికారికంగా రుతుపవనాల రాకను ప్రకటిస్తారు. కేరళ, కర్ణాటక, లక్ష్యద్వీప్‌లోని సుమారు 60 శాతం వాతావరణ కేంద్రాల్లో వరుసగా రెండు రోజులపాటు కనీసం 2.5 మి.మి. వర్షపాతం నమోదు కావాలి. ప్రస్తుత పరిస్థితుల్లో ఈ పరిమితి ఇంకా నెరవేరలేదు. అందుకే అధికారిక ప్రకటన వెలువడలేదు. ప్రస్తుతానికి రుతుపవనాలు ఆగిపోయినప్పటికీ , ఆశాజనకమైన వార్త కూడా ఉంది. స్కైమెట్ అంచనాల ప్రకారం రాబోయే గురువారం లేదా శుక్రవారం నాటికి రుతుపవనాలు కేరళ తీరాన్ని తాకే అవకాశం ఉంది. వచ్చే 3-4 రోజుల్లో అరేబియా సముద్రంలోని మిగిలిన ప్రాంతాలు, బంగళాఖాతంలోని మెజారిటీ ప్రాంతాలు, కేరళ, తమిళనాడులోని కొన్ని ప్రాంతాలకు ఇవి విస్తరించడానికి పరిస్థితులు అనుకూలంగా మారుతున్నాయి. పరిస్థితిని సమీక్షిస్తున్న ఐఎండీ త్వరలోనే రుతుపవనాల రాకపై సవరించిన తేదీని ప్రకటించే అవకాశం ఉంది. భారత్‌లో రుతుపవనాలకు కేరళ ప్రవేశ ద్వార లాంటిది. ఇక్కడికి రుతుపవనాలు చేరిన తర్వాతే దేశవ్యాప్తంగా వర్షాలు విస్తరిస్తాయి. వర్షాలపైనే దేశంలోని సుమారు 70 శాతం సాగు భూమి ఆధారపడి ఉంది. రుతుపవనాలు ఆలస్యమైతే విత్తనాలు వేయడం ఆలస్యమవుతుంది. అది ఆహార ద్రవ్యోల్బణంపై ప్రభావం చూపుతుంది. అయితే కొన్ని రోజుల జాప్యం సర్వసాధారణమేనని, రుతుపవనాలు పుంజుకుంటే ఆ తర్వాత వర్షపాతం సాధారణంగానే ఉండొచ్చని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు.

# ముంచుకొచ్చే ఎల్ నినో ముప్పు




దాదాపు ప్రతి ఖండాన్ని ప్రభావితం చేసే వాతావరణ ఘటన తరుముకొస్తున్నది. సముద్రాలు వేడెక్కటం వల్ల వాతావరణంలో బలీయమైన మార్పులు కలిగించే ఎల్ నినో ప్రభావంతో ప్రకోపం ఎంతో దూరంలో లేదనే హెచ్చరికలు అంతకంతకూ మిన్నంటుతున్నాయి. ఎల్ నినో ప్రారంభం కావటం 80 శాతం ఖాయమని, అది అంతిమంగా తీవ్రస్థాయికి చేరుకోవటం 90 శాతం ఖాయమని ఐక్యరాజ్య సమితి ఆధ్వర్యంలోని ప్రపంచ వాతావరణ విభాగం (డబ్ల్యూఎంవో) స్పష్టం చేసింది. భౌగోళిక ఉష్ణోగ్రతలు ఈ సరికే కాకలు పుట్టిస్తున్నాయి. ప్రపంచ వ్యవసాయం తీవ్రమైన వత్తిడికి గురవుతున్నది. ఈ నేపథ్యంలో ఎల్ నినో వేగంగా దూసుకువస్తుండటం ఆందోళన కలిగించే విషయమే. ఈసారి ఎల్ నినో ప్రభావం ఆస్ట్రేలియా, ఇండోనేషియా, సెంట్రల్ అమెరికాతో పాటు ఈసారి వర్షపాతం సగటుకు దిగువన ఉంటుందని భావిస్తున్న దక్షిణాసియాలో ఎక్కువగా ఉంటుందని డబ్ల్యూఎంవో హెచ్చరిస్తున్నది. అదే పరిధిలోకి వచ్చే తెలంగాణ ఎల్ నినో దుష్ప్రభావాలకు దూరంగా ఉండలేదనేది వాస్తవం. వర్షాలు తగ్గిపోయి ఎండలు పెరగటం అనేది అంతిమంగా ప్రభావం చూపేదీ సాగు మీదనే. పైగా రాబోయే ఉత్పాతానికి సంసిద్ధం కావటానికి సమయం చాలా తక్కువగా ఉన్నదని శాస్త్రవే త్తలు అంటున్నారు. మరి తెలంగాణ ప్రభుత్వం ముందుజాగ్రత్త చర్యలు తీసుకుంటున్నదా అనేది ఇప్పుడు మనముందున్న ప్రశ్న.తెలంగాణ ప్రభుత్వ అప్పులు తెలంగాణ పీఠభూమిపై ఉన్న సంగతి తెలిసిందే. ఇక్కడి వ్యవసాయంలో అధికశాతం వర్షాధారంగానే సాగుతుంది. వానలు ముఖం చాటేస్తే సాగు సడుగులు విరిగిపోతాయి. కాళేశ్వరం వంటి ప్రాజెక్టులు ఆదుకునేది ఇలాంటి క్లిష్టపరిస్థితుల్లోనే. ఆ సోయి కరువైన కాంగ్రెస్ సర్కార్ రాజకీయ కక్ష సాధింపులకు పాల్పడుతూ నీటి భరోసాకు నీళ్లు వదిలింది. ప్రాజెక్టులను పడావు పెడుతూ జలాశయాలను ఎండబెడుతున్నది. ఇటీవల ఎల్ నినో భయంతో కాళేశ్వరం మరమ్మతులంటూ కొంత హడావుడి చేసినా పనులు ముందుకు సాగటం లేదు. మరోవైపు ఎల్ నినో వంటి ప్రకృతి విపత్తుల ప్రభావాన్ని తగ్గించటంలో చెట్ల పెంపకం చాలా కీలకం. కేసీఆర్ హయాంలో చేపట్టిన తెలంగాణకు హరితహారం అద్భుత ఫలితాలను సాధించింది. 2015-21 మధ్యకాలంలో అటవీ విస్తీర్ణం 19,854 చదరపు కిలోమీటర్ల నుంచి 21,214 చదరపు కిలోమీటర్లకు అంటే దాదాపు 8 శాతం మేర పెరిగింది. పల్లెలు, పట్టణాల్లోని అటవీయేతర ప్రదేశాల్లో వృక్షాల పెరుగుదల 14.5 శాతానికి పెరిగింది. 2019-21 అంచనాల్లో హరితావరణం విస్తరణలో దేశ సగటును మించిపోయి ప్రశంసలు అందుకున్నది తెలంగాణ. హరితహారం కార్యక్రమాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం వనమహోత్సవంగా పేరు మార్చి తూతూమంత్రంగా నడుపుతుండటం మనం చూస్తున్నాం. ఈ రెండు ప్రధాన అంశాలు ఎల్ నినో సంసిద్ధతలో సర్కార్ వైఫల్యాన్ని ఎత్తిచూపుతున్నాయి. ఇప్పుడు ఎల్ నినో ఉత్పాతం తలుపు తడుతున్న వేళ రేవంత్‌రెడ్డి హడావిగా సమీక్ష జరిపి, అధికారులకు మొక్కుబడిగా ఆదేశాలిచ్చి చేతులు దులిపేసుకున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర రైతులకు కష్టాలు ఇప్పట్లో తప్పేలా కనిపించటం లేదు. ఓ వైపు సాగుకు సర్కార్ పెట్టుబడి సాయం ఎగ్గొట్టటమే కాకుండా విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు తగిన స్థాయిలో అందుబాటులో ఉంచటం లేదు. మరోవైపు ధాన్యం కొనుగోళ్ల విషయమై నరకం చూపిస్తున్నది. తాజాగా యూరియాపై రాష్ట్ర ప్రభుత్వం చేతులెత్తేస్తున్నది. ఇదంతా చూస్తుంటే వానకాలం సాగుబడి ఎలా ఉంటుందో ఊహించుకుంటేనే దడ పుడుతున్నది. సర్కార్ సహాయ నిరాకరణకు వర్షాల లేమి తోడైతే రైతు పరిస్థితి అధోగతే. ప్రభుత్వం ఇప్పటికైనా ప్రాజెక్టుల స్థితిగతులపై దృష్టి సారించాలి. అలాగే తక్షణ ప్రాతిపదికపై సాగుబడికి అవసరమైన పెట్టుబడి, విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచి కొనుగోళ్ల వ్యవస్థను సమూలంగా చక్కదిద్దాలి. అప్పుడే తెలంగాణ రైతన్న ఎల్ నినో దుష్ప్రభావాల నుంచి కొంచెమైనా ఉపశమనం పొందగలుగుతాడు.

# అధికార పార్టీల అక్రమ సమీకరణాలు



కొన్నాళ్ల క్రితం ఖమ్మంలో పర్యటించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలంగాణలో తెలుగుదేశం పార్టీ లేకుండా చేసిన బీఆర్ఎస్ జెండా దిమ్మెలను కూల్చండి.. ఏమన్నా అయితే నేంజూసుకుంటా అని ఎన్టీఆర్ అభిమానులకు చంద్రబాబు అనుచరగణానికి రెచ్చగొట్టారు. రాష్ట్ర పర్యటనకు వచ్చిన ప్రధాని మోదీ చిద్విలాసంగా నవ్వుతూ తనవైపు రమ్మని బహిరంగానే రేవంత్‌రెడ్డిని ఆహ్వానించారు. వెనువెంటనే ప్రత్యేకమైన సందర్భమేదీ లేకుండా హైదరాబాదులో చంద్రబాబు ఇంటికి వెళ్లి సుదీర్ఘ మంతనాలు జరిపారు. అదేపనిగా పవన్ కళ్యాణ్‌ను పరామర్శించారు. అమిత్ షా, పవన్ కళ్యాణ్ భేటీకి సంబంధించిన వ్యవహారంలో ప్రముఖ విశ్లేషకుడు ప్రొఫెసర్ కే నాగేశ్వర్ చేసిన ఒక వ్యాఖ్య ఆధారంగా ఆంధ్రప్రదేశ్ కూటమి మద్దతుదారులు సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున దాడికి ఎగబడ్డారు. అమిత్‌షాతో, పవన్ కళ్యాణ్ భేటీకి సంబంధించిన వ్యవహారంలో నాగేశ్వర్ చేసిన తన వ్యాఖ్యలు ఉపసంహరించుకున్నప్పటికీ జనసేన కార్యకర్తలు బెదిరింపులకు పాల్పడ్డారు. ఆంధ్రాలో ఒకటి రెండు చోట్ల పోలీస్ కేసులు నాగేశ్వర్ తెలంగాణ పోలీసులను ఆశ్రయించడం వరకు వ్యవహారం తీవ్రస్థాయికి చేరింది. ఎన్టీఆర్ జన్మదిన సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌లోని మంగళగిరిలో జరిగిన టీడీపీ మహానాడులో ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు నారా లోకేశ్ మాట్లాడుతూ తెలంగాణలో పార్టీని బలోపేతం చేస్తానని చెప్పారు. ఆంధ్ర పదం ఉన్నది తప్ప, తెలంగాణ పదం అసలు డిక్షనరీలోనే లేదని, దాన్ని స్వార్థపరులు సృష్టించారని ఆ పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు బక్కని నరసింహులు అన్నారు. అదే రోజు హైదరాబాద్‌లో సురవరం ప్రతాపరెడ్డి విగ్రహావిష్కరణకు పోకుండా అమీర్‌పేట్ మైత్రివనం చౌరస్తాలో ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎప్పటిలాగే తెలుగుదేశం రాగం ఎత్తుకున్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం జూన్ 2న పవన్ కళ్యాణ్ హైదరాబాద్‌లో ఒక సభ ఏర్పాటు చేశారు. ఈ వరుస ఘటనలు యాదృచ్ఛికంగా జరుగుతున్నాయంటే నమ్మలేం. తెలంగాణపై మళ్లీ ఏవో కుట్రల మేఘాలు కమ్ముకుంటున్నాయి. కేసీఆర్ ధాటికి తెలంగాణ రాజకీయాలకు క్రమక్రమంగా దూరమైన చంద్రబాబుకు పదేండ్ల తర్వాత మళ్లీ రావడానికి ప్రయత్నిస్తున్నారు. 2014 ఎన్నికల్లో గెలిచి కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యాక ఏడాది తిరగకముందే ఓటుకు నోటు ఉదంతంలో దొరికిపోయిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ముఖం చాటేశారు. అనంతరం ఏడాదిన్నరకి జరిగిన గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో లోకేశ్ రంగంలోకి దిగి ప్రచారం చేసినా తెలుగుదేశం పార్టీ ఒక్క సీటుకే పరిమితమైంది. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో తొలిసారిగా కాంగ్రెస్‌తో పొత్తు పెట్టుకొని పునఃప్రవేశానికి ప్రయత్నించినా రెండు సీట్లకే పరిమితమైంది. 2023 ఎన్నికల్లో అసలు పోటీనే చేయలేదు. తెలుగుదేశం పార్టీ కదలికలు, కార్యక్రమాలు ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్‌కే పరిమితమైపోయాయి. రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక తెలుగుదేశం పార్టీ ఆశలు మళ్లీ చిగురించడం ప్రారంభమైంది. అందు కారణం రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ అధినేత అయినప్పటికీ ఏనాడు చంద్రబాబుతో సొంత రాష్ట్ర ప్రయోజనాల కోసం ప్రజల పక్షాన బరిగీసి నిలువలేదు. తెలుగుదేశం పార్టీ పుట్టిందే కాంగ్రెస్ వ్యతిరేక సిద్ధాంతంతో. కాంగ్రెస్ పార్టీ సైతం సమైక్య రాష్ట్రంలో 35 ఏండ్ల పాటు తెలుగుదేశం పార్టీని ప్రధాన ప్రత్యర్థిగా పరిగణించింది. కానీ ప్రస్తుతం కాంగ్రెస్ ఎన్నికల ప్రచార సభల్లో, కార్యక్రమాల్లో తెలుగుదేశం జెండాలు ఎగురుతున్నాయి. గత లోక్ సభ ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశంతో పొత్తు పెట్టుకున్న బీజేపీ ప్రచార సమయంలో చంద్రబాబు సహా తెలుగుదేశం అగ్రనేతలను అక్కడికే పరిమితం చేశారు. తెలంగాణలో అడుగుపెట్టనీయలేదు. రేవంత్‌రెడ్డి అటు మోదీని ఇటు చంద్రబాబును భుజాన ఎక్కించుకుని ఊరేగుతున్నా నియంత్రించలేని దీనస్థితికి కాంగ్రెస్ చేరుకున్నది. తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో కాంగ్రెస్, బీజేపీకి చిక్కని యోధుడు కేసీఆర్. తెలంగాణ ప్రయోజనాల విషయానికొస్తే ఎవరికీ తలవంచని నైజం కేసీఆర్ సొంతం. ఉద్యమంలో ఉన్నా, అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా తెలంగాణపై ఈగ వాలినా ఆయన సహించరు అనేది జగమెరిగిన సత్యం. కేసీఆర్ అధికారంలో ఉన్నంతకాలం తెలంగాణ వైపు కన్నెత్తి చూసే ధైర్యం ఎవరికీ ఉండేది కాదు. ఇప్పుడా పరిస్థితి లేదు. కేసీఆర్ అధికారంలో లేరు. రేవంత్‌రెడ్డిని తెలుగుదేశం, బీజేపీ అవకాశం అనుకుంటున్నాయి. ఆ రెండు పార్టీల మూలాలు తనలో ఉన్నాయని రేవంత్‌రెడ్డి బహిరంగంగానే ప్రకటించారు. ఇదే అదనుగా తెలంగాణ అస్తిత్వ ఆత్మగౌరవాలను భగ్నం చేయడానికి, బీఆర్ఎస్‌ను దెబ్బతీయడానికి బీజేపీ, టీడీపీ, కాంగ్రెస్ ఒక్క తాటి మీదికి వచ్చాయిని వరుస పరిణామాలను బట్టి స్పష్టమవుతున్నది. కుడి, ఎడమల మిత్రపక్షాల భుజాలపై చేతులు వేస్తే తప్ప రాజకీయంగా ఒక్క అడుగూ ముందుకువేయలేని చంద్రబాబు నెరపే రాజకీయ స్నేహాలకు ఒక శాశ్వతత్వం ఉండదు. అవసరాన్ని బట్టి ఎవరితోనైనా జత కట్టడం, వదిలి పెట్టడం ఆయన ఎత్తుగడల నైజం. స్థానిక బీజేపీ, కాంగ్రెస్ నేతలు పావులు మాత్రమే. జరుగుతున్న పరిణామాలు వెల్లడిస్తున్న సంకేతం అదే. పుష్కర తెలంగాణ దీపం కొడిగట్టే ప్రమాదమున్నది. ప్రజలారా తస్మాత్ జాగ్రత్త!

## విజయ్ వర్సెస్ అన్నామలై...

**చెన్నై :** తమిళనాడు రాజకీయాలు ఇప్పుడు దేశవ్యాప్తంగా ఆసక్తి రేకెత్తిస్తున్నాయి. మొన్నటి తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల ఫలితా?లే ఇందుకు కారణమని చెప్పాలి. ఈ ఎన్నికల్లో కోలీవుడ్ స్టార్ హీరో విజయ్ స్థాపించిన తమిళ వెట్రిగ కజగం (టీవీకే) రెండు పెద్ద పార్టీలను చిత్తు చేసి అధికార పార్టీగా అవతరించిన తీరు ఈ ఆసక్తిని మరింతగా పెంచింది. ఈ ఆసక్తి ఎక్కడిదాకా వెళ్లిందంటే? తమిళనాడు అసెంబ్లీకి 2031లో జరిగే ఎన్నికల సమీకరణాల వరకూ వెళ్లిపోయింది. 2031లో జరిగే తమిళ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ విజయ్ వర్సెస్ అన్నామలై అంటూ ఆసక్తికర విశ్లేషణలు వినిపిస్తున్నాయి.ఈ విశ్లేషణలు ఎంతమేర కార్యరూపం దాలుస్తాయన్న దానిపైనా ఇప్పుడు ఆసక్తికర చర్చలు జరుగుతున్నాయి. తమిళనాడు నూతన సీఎం విజయ్ ఎన్నికలకు రెండేళ్ల ముందుగానే రాజకీయ పార్టీని ప్రకటించి? రెండేళ్ల పాటు ప్రజల్లో తిరిగారు. అప్పటికే తనకున్న స్టార్ డమ్ ను, ఫ్యాన్ ఫాలోయింగ్ ను చక్కగా వినియోగించుకున్న విజయ్? ఎన్నికల్లో విజయం సాధించారు. ఈ విజయానికి దివంగత నేతలు కరుణానిధి, జయలలితల మరణాలతో ఏర్పడిన రాజకీయ శూన్యతను సద్వినియోగం చేసుకోవడంలో విజయ్ సఫలమయ్యారు. 2031 నాటికి విజయ్ పార్టీ ఓ ప్రధాన పోటీదారుగా అయితే ఉంటుందని పక్కాగా చెప్పవచ్చు.ఇక బీజేపీ నుంచి బయటకు వెళ్లేందుకు సిద్ధమైపోయిన అన్నామలై విషయానికి వస్తే.. అసలు ఆయన రాజకీయ ప్రయాణం ఎలా అన్న దానిపై ఇప్పటిదాకా స్పష్టతే లేదని చెప్పాలి. ఓ ఐపీఎస్ అధికారిగా పనిచేస్తున్న అన్నామలై? తన సివిల్ సర్వెంట్ పదవికి రాజీనామా చేసి మరీ?రాజకీయాల్లోకి వచ్చారు. వచ్చీరాగానే బీజేపీ బాటలో నడిచిన ఆయన? బీజేపీ తమిళనాడు అధ్యక్షుడి హోదాలో పలు కీలక కార్యక్రమాలకు దిగారు. బహిరంగంగా తనను తాను కొరడాతో కొట్టుకుని నిరసన వ్యక్తం చేసిన అన్నామలై దేశవ్యాప్తంగా అయితే గుర్తింపును దక్కించుకున్నారు. అయితే ఆయన భవిష్యత్తు రాజకీయ చిత్రం ఏమిటన్నది ఇప్పటికీ తెలియదనే చెప్పాలి.అన్నామలై బీజేపీని వీడే దిశగా సాగుతూ ఉంటే? ఆయనను పార్టీలోనే నిలుపుకునే దిశగా కమలం పార్టీ యత్నిస్తోంది. అయినా బీజేపీని వీడినా అన్నామలై? విజయ్ స్థాయిలో ప్రజాదరణను చూరగొంటారన్న గ్యారెంటీ అయితే లేదు. ఎందుకంటే? ఇప్పటికే ఓ రాజకీయ పార్టీలో పనిచేసిన ఆయన ఆ పార్టీని వీడి బయటకు వచ్చేందుకు యత్నిస్తూ? రాజకీలపై తనకు ఇంకా స్పష్టత రాలేదన్న విషయాన్ని తనకు తానుగానే బయటపెట్టుకున్నారు. విజయ్ కి కోట్లాది మంది ఫ్యాన్స్ ఓట్లు వేసి, వెయించి ఆయనకు గెలుపును అందిస్తే? ఆ స్థాయిలో అన్నామలైకి ఓట్లు వేసి, వేయించే వారు ఎవరన్నది ప్రశ్నార్థకం.

# గ్రామసభలో ప్రజా సమస్యలపై చర్చ





**గ్రంథాలయం, ప్రభుత్వ వైద్యుడి అవసరాన్ని ప్రస్తావించిన గ్రామస్తులు.**

**అగ్నిధార న్యూస్ మహమ్మదాబాద్:**

మహమ్మదాబాద్ మండలంలోని నంచర్ల గ్రామంలో గురువారం గ్రామసభను సర్పంచ్ ఎస్. గాయత్రీదేవి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వ్యవసాయ అధికారి (ఏవో) నరేందర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. పొడి చెత్త, తడి చెత్తను వేర్వేరుగా సేకరించి నిర్వహించాలని తెలిపారు. వర్షాకాలం సమీపిస్తున్నందున గ్రామంలో వర్షపు నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని, లేకపోతే దోమలు పెరిగి డెంగీ, మలేరియా, కలరా వంటి వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉందని హెచ్చరించారు. స్వచ్ఛ గ్రామం––స్వస్థ గ్రామం లక్ష్యంగా (ఘన వ్యర్థాల నిర్వహణ) నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు.గ్రామంలో చదువుకున్న యువత, విద్యార్థుల సంఖ్య అధికంగా ఉన్నందున గ్రంథాలయం ఏర్పాటు చేయాలని గ్రామస్తులు గ్రామసభలో కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన అధికారులు పైస్థాయి అధికారుల దృష్టికి తీసుకెళ్లి గ్రంథాలయం ఏర్పాటుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.నంచర్ల గ్రామం పెద్ద గ్రామం కావడంతో ప్రభుత్వ వైద్యుడిని నియమించాలని గ్రామస్తులు కోరారు. ప్రస్తుతం ఏఎన్ఎం కొండమ్మ, ఆశా కార్యకర్తలు గ్రామ ప్రజలకు ఆరోగ్య సేవలు అందిస్తున్నారని అధికారులు తెలిపారు. ఆర్డీఎస్ స్వచ్ఛంద సంస్థ వారు బాల్య వివాహాల, బాల కార్మికుల తల్లిదండ్రులేని పిల్లల గురించి గ్రామ సభలో అవగాహన కల్పించారు. తల్లిదండ్రులు లేని పిల్లలకు నెలకు 4000 రూపాయలు స్వచ్ఛంద సంస్థ నుండి ఇస్తామని తెలియజేశారు. అలాంటి పిల్లలు ఉన్నట్లయితే అంగన్‌వాడీ టీచర్లకు సమాచారం అందించి అవసరమైన ధ్రువీకరణ పత్రాల ఇవ్వాలని సూచించారు. గ్రామంలోని పోతురాజు చెరువు పరిసరాల్లో విద్యుత్ తీగలు ప్రమాదకరంగా తక్కువ ఎత్తులో ఉన్నాయని వార్డు సభ్యుడు మైసయ్య గ్రామసభ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, బాల్ రెడ్డి, బి రాజు, ఎండి.ఈసా, జె వీరాజీ, జి లక్ష్మణ్, రంగారెడ్డి, జనార్దన్ రెడ్డి, జె అంజి, వెంకటయ్య, జి ఆంజనేయ, సత్యం, జి నవీన్ కుమార్, యువజన సంఘాల నాయకులు యువకులు గ్రామపంచాయతీ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది, గ్రామ పెద్దలు, మహిళలు గ్రామస్తులు పాల్గొన్నారు.

# హమాలీల కూలీ రేట్లు పెంచాలి

**జూన్ 10లోపు సమస్య పరిష్కారానికి డీసీఎల్ సూచన**
**దుకాణాల వారీగా హమాలీల కేటాయింపు పూర్తి**




**అగ్నిధార న్యూస్,( రామగుండం):**

గోదావరిఖని కూరగాయల మార్కెట్‌లో పనిచేస్తున్న హమాలీలకు కూలీ రేట్లు పెంచాలని జిల్లా లేబర్ కమిషనర్ (డీసీఎల్) సూచించినట్లు కరీంనగర్ జిల్లా హమాలీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు, ఏఐటీయూసీ నగర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.ఏ. గౌస్ తెలిపారు.గురువారం గోదావరిఖని కూరగాయల మార్కెట్‌లో హోల్‌సేల్ వ్యాపారులకు దుకాణాల వారీగా హమాలీల కేటాయింపునకు సంబంధించిన పేర్ల జాబితాను అందజేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. హమాలీల కూలీ రేట్ల పెంపు కోసం గత కొన్ని సంవత్సరాలుగా యూనియన్ ఆధ్వర్యంలో నిరంతర పోరాటం కొనసాగుతున్న నేపథ్యంలో, జిల్లా లేబర్ కమిషనర్ సమక్షంలో హోల్‌సేల్ వ్యాపారులతో పలుమార్లు చర్చలు జరిగాయని తెలిపారు. ఈ చర్చల ఫలితంగా దుకాణాల వారీగా హమాలీల కేటాయింపు ప్రక్రియ పూర్తయిందని పేర్కొన్నారు. కూలీ రేట్ల పెంపు అంశంపై హోల్‌సేల్ వ్యాపారులు, హమాలీ యూనియన్ ప్రతినిధులు పరస్పర చర్చల ద్వారా జూన్ 10లోపు అంగీకారానికి వచ్చి సమస్యను పరిష్కరించుకోవాలని డీసీఎల్ సూచించారని వెల్లడించారు.

నిత్యావసర వస్తువుల ధరలు రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో హమాలీల జీవన వ్యయం కూడా అధికమైందని, అందుకు అనుగుణంగా కూలీ రేట్లను పెంచేందుకు వ్యాపారులు సానుకూలంగా స్పందించాలని గౌస్ కోరారు. హమాలీల సంక్షేమం, జీవన భద్రత కోసం యూనియన్ నిరంతరం కృషి చేస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో హమాలీ వర్కర్స్ యూనియన్ నాయకులు కండె లక్ష్మయ్య, రాంచందర్, జానీ మియా, గాలిపెల్లి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్కలపల్లిలో ప్రజాపాలన ప్రగతి ప్రత్యేక గ్రామ సభ



**గ్రామాభివృద్ధికి ప్రజల భాగస్వామ్యం అవసరం**
**: సర్పంచ్ ఎరుకల అంజయ్య**

**అగ్నిధార న్యూస్,( రామగుండం):**

పాలకుర్తి మండలంలోని ఎల్కలపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో గురువారం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక ప్రత్యేక గ్రామ సభను సర్పంచ్ ఎరుకల అంజయ్య అధ్యక్షతన నిర్వహించారు. గ్రామాభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాలపై సమావేశంలో చర్చించి పలు తీర్మానాలు ఆమోదించారు. గ్రామ సభలో వర్షాకాల సన్నద్ధత, సురక్షిత త్రాగునీటి సరఫరా, ఘన వ్యర్థాల నిర్వహణ, జల సంరక్షణ, మొక్కల పెంపకం –– వాటి సంరక్షణ, ఓటర్ల జాబితా నిర్వహణ, సమగ్ర గ్రామాభివృద్ధి, వరదల నివారణ చర్యలు, ప్రజల భద్రత తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు. గ్రామంలో మౌలిక సదుపాయాల మెరుగుదలతో పాటు పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఎరుకల అంజయ్య మాట్లాడుతూ గ్రామాభివృద్ధి కార్యక్రమాల విజయవంతమైన అమలుకు ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని అన్నారు. గ్రామాన్ని పరిశుభ్రంగా, పచ్చదనంతో నింపేందుకు ప్రతి గ్రామస్థుడు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు. నీటి వనరుల సంరక్షణ, మొక్కల పెంపకం, పారిశుద్ధ్య కార్యక్రమాల్లో ప్రజలు చురుకుగా పాల్గొనాలని సూచించారు. గ్రామ ప్రజల అవసరాలు, సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపడతామని తెలిపారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేయడంలో గ్రామ సభలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి రమ్య, మండల అభివృద్ధి అధికారి (ఎంపీడీవో), ఎన్‌టీపీఎస్ఐ, వివిధ శాఖల అధికారులు, వార్డు సభ్యులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామాభివృద్ధికి సంబంధించిన పలు సూచనలు, అభిప్రాయాలను గ్రామస్థులు సభలో వ్యక్తం చేశారు.

## ప్రభుత్వ సెక్యూరిటీలపై క్యాపిటల్ గెయిన్స్ టాక్స్ రద్దు

**విదేశీ పెట్టుబడుల కోసం యత్నాలు**

**న్యూఢిల్లీ :** ఇరాన్ యుద్ధం వల్ల దేశ ఆర్థిక వ్యవస్థ దెబ్బతినే అవకాశం ఉంది. ఈ ప్రతికూల ప్రభావాలను తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం ఓ కీలక అడుగు వేసినట్లు తెలుస్తోంది. దేశంలోకి విదేశీ పెట్టుబడులను పెద్ద ఎత్తున ఆకర్షించడమే లక్ష్యంగా సంచలన నిర్ణయం తీసుకున్నట్లు అధికారిక వర్గాలు చెబుతున్నాయి. ఈ మేరకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర మంత్రివర్గం ఆర్డినెన్స్‌ను ఆమోదించినట్లు సమాచారం.ఈ ఆర్డినెన్స్ ద్వారా ఆదాయపు పన్ను చట్టాన్ని సవరించనున్నారు. ప్రభుత్వ సెక్యూరిటీల్లో విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్లు పెట్టే పెట్టుబడులపై క్యాపిటల్ గెయిన్స్ పన్నును పూర్తిగా రద్దు చేయనున్నట్లు తెలుస్తోంది. రాష్ట్రపతి ఆమోదం లభించిన వెంటనే ఈ కొత్త నిబంధన అమల్లోకి రానుంది.

# ఉత్తర తెలంగాణలో ఆదర్శ నగరంగా రామగుండం అభివృద్ధి



**ప్రజల సహకారంతో సమగ్ర అభివృద్ధికి కృషి**
**ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్**

**అగ్నిధార న్యూస్ ,(రామగుండం):**

రామగుండం ప్రాంతాన్ని ఉత్తర తెలంగాణలోనే ఆదర్శవంతమైన, అద్భుతమైన నగరంగా తీర్చిదిద్దేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ అన్నారు. పట్టణ ప్రగతి కార్యక్రమంలో భాగంగా గురువారం రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 57వ డివిజన్‌లో ఆయన విస్తృతంగా పర్యటించారు.ఈ సందర్భంగా కాలనీల్లో తిరుగుతూ స్థానిక ప్రజలను కలుసుకుని వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న మౌలిక సదుపాయాల సమస్యలు, పారిశుధ్యం, డ్రైనేజీ, రహదారుల నిర్వహణ తదితర అంశాలపై స్థానికులతో చర్చించి అధికారులకు తగిన సూచనలు చేశారు.

అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రామగుండం ప్రాంత సమగ్ర అభివృద్ధికి ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని పేర్కొన్నారు. పట్టణాన్ని పరిశుభ్రంగా, ఆరోగ్యవంతంగా ఉంచేందుకు ప్రతి పౌరుడు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. రోడ్లపై చెత్త వేయకుండా, డ్రైనేజీల్లో వ్యర్థాలను పారవేయకుండా ప్రజలు సహకరించాలని కోరారు.రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తూ రామగుండం ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ మెరుగైన మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి, డిప్యూటీ మేయర్ పాతపల్లి ఎల్లయ్య, కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి చేపడుతున్న చర్యలను స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

## దరఖాస్తులకు ఆహ్వానం

**బాలికల వసతి గృహంలో వంట మనిషికి సహాయకురాలి పోస్టులు**

**అగ్నిధార న్యూస్ సిద్దిపేట జిల్లా**

జగదేవపూర్ మండల కేంద్రంలో ఉన్న ఆదర్శ బాలికల వసతి గృహంలో వంట మనిషికి సహాయకురాలు కావాలని మండల విద్యాధికారి సైదులు ప్రకటనలో తెలిపారు. 18 నుండి 45 సంవత్సరాల మధ్య వయసుగల మహిళలు దరఖాస్తులు చేసుకోవచ్చని తెలిపారు. మే 10వ తేదీ వరకు మండలంలోని ఆదర్శ పాఠశాల మోడల్ పాఠశాలలలో స్వీకరిస్తారని పేర్కొన్నారు. ఆసక్తిగల మహిళా అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. పూర్తి వివరాల కోసం మండల విద్యాధికారి కార్యాలయాన్ని,

ఫోన్. నెంబర్ 8309748832 ను సంప్రదించాలని తెలిపారు

## అంచన్‌పల్లి టోల్‌గేట్ వద్ద లారీ-బైక్ ఢీ.. యువకుడికి తీవ్ర గాయాలు



**అగ్నిధార న్యూస్ మహమ్మదాబాద్/ గండీడ్:**

అంచన్‌పల్లి టోల్‌గేట్ సమీపంలో గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు తీవ్రంగా గాయపడ్డాడు. వివరాల ప్రకారం.. గుమ్మడాల గ్రామానికి చెందిన వెంకటేష్ (30) పని నిమిత్తం బైక్‌పై మహబూబ్‌నగర్‌కు వెళ్తుండగా ఎదురుగా వస్తున్న లారీ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో వెంకటేష్ ఎడమ కాలు విరగడంతో పాటు శరీరంపై పలు చోట్ల గాయాలయ్యాయి. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న 108 అంబులెన్స్ సిబ్బంది ఈఎంటీ కేశవులు, పైలట్ చాంద్ పాషా ఘటనాస్థలానికి చేరుకుని క్షతగాత్రుడికి ప్రాథమిక చికిత్స అందించారు. అనంతరం అంబులెన్స్‌లో మహబూబ్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

వెంకటేష్ ఆరోగ్య పరిస్థితి ప్రస్తుతం నిలకడగా ఉన్నట్లు సమాచారం.

## బుద్ధగయలో డాక్టర్ బైరి నరేష్ కుటుంబానికి ఘన స్వాగతం



**అగ్ని ధార న్యూస్ (బుద్ధగయ):**

బౌద్ధ ధర్మ ప్రచారం, సామాజిక చైతన్య కార్యక్రమాల్లో విశేష సేవలందిస్తున్న డాక్టర్ బైరి నరేష్ కుటుంబ సభ్యులు బుద్ధగయను సందర్శించారు. ఈ సందర్భంగా స్థానిక బౌద్ధ భిక్షువులు, బౌద్ధ సంఘాల ప్రతినిధులు వారికి ఘన స్వాగతం పలికారు. పర్యటనలో భాగంగా వారు బౌద్ధ ధర్మ స్థాపకుడు గౌతమ బుద్ధుడు సంచరించిన పుణ్యక్షేత్రాలను సందర్శించారు. ముఖ్యంగా బుద్ధ భగవాన్ సంపూర్ణ జ్ఞానోదయం పొందిన మహాబోధి ఆలయం, బోధి వృక్షం, బుద్ధుని విగ్రహాన్ని దర్శించుకుని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం మహాబోధి మహావిహార విముక్తి ఉద్యమం చేపడుతున్న బౌద్ధ భిక్షువులను కలిసి వారికి సంఘీభావం ప్రకటించారు. బౌద్ధ వారసత్వ పరిరక్షణ కోసం జరుగుతున్న ఉద్యమానికి తమ మద్దతు ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా పేద విద్యార్థులకు ఉచిత విద్యను అందిస్తున్న శ్రీలంక విహార్‌ను సందర్శించి అక్కడి విద్యా కార్యక్రమాలను పరిశీలించారు. విద్యార్థులతో ముచ్చటించి వారి విద్యాభ్యాసాన్ని అభినందించారు. తదనంతరం కుటుంబ సభ్యులతో కలిసి బుద్ధ భగవాన్ జన్మస్థలమైన లుంబినీ (నేపాల్) పర్యటనకు బయలుదేరారు. డాక్టర్ బైరి నరేష్ కుటుంబ సభ్యుల బుద్ధగయ పర్యటనను పురస్కరించుకుని బౌద్ధ భిక్షువు భంతే సత్య బోధి వారిని బోధి వృక్ష ఆకుతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. బౌద్ధ ధర్మంపై వారి నిబద్ధతను కొనియాడారు.ఈ కార్యక్రమంలో పలువురు బౌద్ధ భిక్షువులు, సామాజిక కార్యకర్తలు, బౌద్ధ ధర్మ అనుచరులు పాల్గొన్నారు.

## ఘనంగా కబడ్డీ బాలకృష్ణ జన్మదిన వేడుకలు

**అగ్నిధార న్యూస్ సిద్దిపేట జిల్లా**



జగదేవపూర్ మండలం కేంద్రంలోని స్థానిక శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద బి ఆర్ ఎస్ పార్టీ మండల విద్యార్థి విభాగం అధ్యక్షుడు కబడ్డీ బాలకృష్ణ జన్మదినం సందర్భంగా స్థానిక సర్పంచ్ పనగట్ల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.అనంతరం శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ క్రీడల్లో బాలకృష్ణ ముందుంటాడు అని మండలం కు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆయన అన్నారు. ఇలాంటి జన్మదిన వేడుకలు ఎన్నో మరెన్నో జరుపుకోవాలని నిండు నూరేళ్లు అష్టయురారోగ్యాలతో ఉండాలని జీవితంలో ఉన్నంత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు,ఈ కార్యక్రమంలో బి ఆర్ యస్ గ్రామ శాఖ అధ్యక్షులు బుద్ధ నాగరాజు, వార్డు సభ్యులు బచ్చలి భాస్కర్,ఎండీ ఇస్మాయిల్, నాయకులు దండే భాస్కర్ పనుగట్ల గణేష్ బాల్ నర్సయ్య నాగరాజు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ డిజిటల్ సభ్యత్వ నమోదు విజయవంతం చేయాలి

**పార్టీ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలి**

**మిషన్ భగీరథ రాష్ట్ర మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్**

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)



వెల్దండ మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ నిర్వహించిన డిజిటల్ సభ్యత్వ నమోదు అవగాహన సదస్సులో పాల్గొని ప్రసంగించిన బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉప్పల వెంకటేష్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి బీఆర్ఎస్ కార్యకర్త, అభిమాని పార్టీ డిజిటల్ సభ్యత్వాన్ని నమోదు చేసుకుని సంస్థాగత బలోపేతానికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని గ్రామస్థాయి నుంచి విస్తృతంగా నిర్వహించి పార్టీని మరింత ప్రజలకు చేరువ చేయాలని సూచించారు. అలాగే సార్ ప్రక్రియపై ప్రజలకు పూర్తి అవగాహన కల్పించాలని, అర్హులైన ప్రతి ఒక్కరూ తమ వివరాలను సక్రమంగా నమోదు చేసుకోవాలని కోరారు. ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి ప్రతి పౌరుడి భాగస్వామ్యం అవసరమని ఆమె పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం, సామాజిక న్యాయమే బీఆర్ఎస్ పార్టీ ప్రధాన లక్ష్యాలని డాక్టర్ విజిత రెడ్డి స్పష్టం చేశారు. పార్టీ శ్రేణులు ప్రజల సమస్యల పరిష్కారానికి అంకితభావంతో పనిచేస్తూ, రాష్ట్ర ప్రగతిలో తమ వంతు పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పుట్టరామ్ రెడ్డి,మాజీ మండల అధ్యక్షుడు జోగయ్య,అన్ని మండలాల బీఆర్ ఎస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# కరెంటు లేక అంధకారంలో గ్రామాలు



అగ్నిధారన్యూస్ పెద్దపల్లి రూరల్

గురువారం సాయంత్రం గాలి వాన బీభత్సానికి పెద్దపల్లి మండలం భోజన్నపేట సబ్ స్టేషన్ పరిధిలోగల కొత్తపల్లి మూలసాల గ్రామాలు, అంధకారంలో మునిగిపోయాయి. విద్యుత్ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం

**ఆయా గ్రామాల్లో పదుల సంఖ్యలో కరెంట్ స్తంభాలు విరిగిపడ్డాయి.**

సాయంత్రం విరిగిపడ్డ కరెంటు స్తంభాలు అర్ధరాత్రి వరకు సరి చేయకపోవడంతో ఇరు గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యమా... సిబ్బంది కొరతనో తెలియదు కానీ... ప్రజలు మాత్రం రాత్రంతా పడిగాపులు కాశారు. సరిపడా సిబ్బంది లేనట్లయితే వేరే ప్రాంతం నుంచైనా విద్యుత్ సిబ్బందిని తీసుకువచ్చి కరెంటు పునరుద్ధరణ చర్యలు చేపడితే ప్రజలకు సౌకర్యవంతంగా ఉండేది, వర్షాకాలం ఆరంభంలోనే ఇలాంటి పరిస్థితులు చూస్తే రాబోయే రోజుల్లో మరిన్ని నిద్రలేని రాత్రులు గడపాల్సి వస్తుందో అని గ్రామస్తులు అనుకుంటున్నారు. ప్రజల సౌకర్యార్థం మళ్లీ ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా విద్యుత్ ఉన్నత అధికారులు ముందస్తుగా చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

# ప్రజల భాగస్వామ్యంతోనే సురక్షిత సమాజ నిర్మాణం సాధ్యం

**రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్‌డరోడ్డు భద్రత నియమాలు తప్పనిసరిగా పాటించాలి**

**గ్రామ రోడ్ సేఫ్టీ కమిటీ సభ్యులు గ్రామంలో ఉన్న బ్లాక్ స్పాట్స్ గుర్తించి నివరణకు కృషి చేయలి**

**మాధకద్రవ్యాల నిర్మూలనలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలి**

**తంగళ్ళపల్లి మండలం తడూర్ గ్రామ సభలో పాల్గొన్న జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే**



**రాజన్న సిరిసిల్ల :** ప్రజల భాగస్వామ్యంతోనే సురక్షితమైన, శాంతియుతమైన సమాజ నిర్మాణం సాధ్యమని జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ? ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా తంగళ్ళపల్లి మండలం తడూర్ గ్రామంలో నిర్వహించిన గ్రామ సభకు జిల్లా ఎస్పీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా గ్రామస్తులతో ముచ్చటించి వారి సమస్యలు తెలుసుకొని పలు సూచనలను చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ...రోడ్డు భద్రత మన అందరి బాధ్యత అని రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు ట్రాఫిక్‌డరోడ్డు భద్రత నియమాలు పాటించాలన్నరు. వాహనదారులు తమ స్వీయారక్షణార్ధం,కుటుంబ క్షేమం కొసం తప్పని సరిగా హెల్మెట్ సిట్ బెల్ట్ ధరించాలన్నారు.మద్యం సేవించి వాహనాలు నపడం, ర్యాష్ డ్రైవింగ్,రాంగ్ రూట్ డ్రైవింగ్ చేయవద్దని,మైనర్ డ్రైవింగ్ పట్ల కఠినంగా వ్యవహరించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి అరైవ్ అలైవ్” కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన గ్రామ రోడ్ సేఫ్టీ కమిటీలు గ్రామాల్లో ఉన్న రహదారి భద్రతా సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. గ్రామాల్లో ఉన్న ప్రధాన సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణలో గ్రామ రోడ్ సేఫ్టీ కమిటీల పాత్ర కీలకమని తెలిపారు. మహిళలు, యువతులు, బాలికలు జిల్లా షి టీమ్ సేవలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. స్కూల్, కాలేజ్,పని చేసే ప్రదేశాల్లో మహిళలు విద్యార్థినులు ఏమైనా ఇబ్బందులు ఎదురుకుంటే నిర్భయంగా షి టీమ్ నంబర్ 87126 56425 నంబర్ ని సంప్రదించాలని సూచించారు.భరోసా కేంద్రం ద్వారా లీగల్, వైద్య సహాయం, మానసిక కౌన్సెలింగ్ సేవలు అందిస్తారని తెలిపారు.మాదక ద్రవ్యాల వినియోగం యువత భవిష్యత్తును నాశనం చేస్తుందని, కుటుంబాలు, సమాజంపై తీవ్ర ప్రభావం చూపుతుందన్నారు.మాదక ద్రవ్యాల నిర్మూలనలో ప్రజలు పోలీసు శాఖకు సహకరిస్తు మాధకద్రవ్యాల నిర్మూలనలో భాగస్వామ్యం కావాలని ప్రజలకు పిలుపునిచ్చారు.ఈకార్యక్రమంలో డిఎస్పీ నాగేంద్రచారి, సిఐ నాగేశ్వరరావు, ఎస్ఐ ఉపేందర్ చారి, వివిధ శాఖల అధికారులు,గ్రామ సర్పంచ్, ప్రజలు పాల్గొన్నారు

## ఈ వారంలో ఇంటర్ సప్లిమెంటరీ రిజల్ట్స్

**హైదరాబాద్ :** తెలంగాణలో ఇంటర్మీడియట్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు మే 21వ తేదీతో ముగిసిన సంగతి తెలిసిందే. ఇక ఈ పరీక్షలకు సంబంధించిన జవాబు పత్రాల మూల్యాంకనం ప్రక్రియ కూడా ముగిసింది. ఈ క్రమంలో ఇంటర్మీడియట్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు రాసిన విద్యార్థులకు విద్యాశాఖ కీలక సమాచారం వెల్లడించింది. ఫలితాలను మరో 5 రోజుల్లోనే వెల్లడించనున్నట్లు తెలిపింది. అంటే జూన్ 10వ తేదీలోపు ఇంటర్ సప్లిమెంటరీ ఫలితాలు ఇంటర్ బోర్డు విడుదల చేయనుంచి. ఈ మేరకు అధికారులు ముమ్మర ఏర్పాట్లు చేస్తున్నారు.ఇప్పటికే జవాబు పత్రాల మూల్యాంకనం, స్కానింగ్ ప్రక్రియలు కూడా పూర్తయ్యాయి. ప్రస్తుతం ఫలితాల విడుదలకు సంబంధించిన తుది సాంకేతిక కసరత్తు జరుగుతుంది. వచ్చే వారంలో ఫలితాలు వెల్లడించనున్నారు. కాగా రాష్ట్రవ్యాప్తంగా మే 12 నుంచి మే 21 వరకు ఇంటర్ ఫస్ట్, సెకండ్ ఇయర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించిన సంగతి తెలిసిందే. ఈ పరీక్షలకు గరిష్ట స్థాయిలో మొత్తం 3,98,358 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఇంటర్ ఫలితాలు వెలువడితేగానీ ఎంసెట్ కౌన్సెలింగ్ ప్రక్రియ మొదలవదు. దీంతోపాటు డిగ్రీ ప్రవేశాలు, ఇతర ఉన్నత విద్యా అడ్మిషన్ ప్రక్రియలు కూడా త్వరలో ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా ఫలితాలను త్వరగా ప్రకటించాలని అధికారులు భావిస్తున్నారు.కాగా ఈ ఏడాది ఇంటర్మీడియట్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలకు భారీగా దరఖాస్తులు వచ్చాయి. మొత్తం 3,98,358 మంది విద్యార్థులు పరీక్ష ఫీజు చెల్లించారు. దీంట్లో జనరల్ విభాగంలో మొత్తం 3,69,294 మంది విద్యార్థులు, ఒకేషనల్ విభాగంలో 28,703 మంది విద్యార్థులు ఉన్నారు. వీరిలో ఫస్టియర్ విద్యార్థులు 2,67,141 మంది ఉండగా.. సెకండియర్ నుంచి 1,30,856 మంది విద్యార్థులు ఉన్నారు. అటు ఏపీలో మే 21వ తేది నుంచి మొదలైన ఇంటర్మీడియట్ పబ్లిక్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు జూన్ 4వ తేదీతో అంటే నేటితో ముగియనున్నాయి.

## ప్రకాష్ రాజ్‌కు ప్రముఖ నిర్మాత బండ్ల గణేష్ స్ట్రాంగ్ కౌంటర్

**హైదరాబాద్ :** నటుడు ప్రకాష్ రాజ్‌కు ప్రముఖ నిర్మాత బండ్ల గణేష్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. రీసెంట్‌గా పవన్ కల్యాణ్ తెలంగాణ ఎన్నికల్లో పోటీ చేస్తామని చెప్పడంపై ప్రకాష్ రాజ్ పరోక్షంగా పోస్ట్ చేయగా దీనికి తనదైన శైలిలో గట్టిగా ఆన్సర్ ఇచ్చారు గణేష్. ‘రండి దొర రండి... కానీ వచ్చే ముందు ఉత్తుత్తినే వస్తున్నారా? పొత్తుతో వస్తున్నారా? లేదా సింగల్‌గా వస్తున్నారా? అది చెప్పి రండి. మీరొస్తానంటే మేమొద్దంటామా?’ అంటూ పోస్ట్ చేశారు ప్రకాష్ రాజ్.దీనికి బండ్ల గణేష్ గట్టి కౌంటర్ ఇచ్చారు. ప్రకాష్ రాజ్‌పై తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. ప్రతీ దాంట్లో జోక్యం చేసుకునేందుకు మీరెవరు? అని ప్రశ్నించారు. ‘నీకెందుకురా ప్రతీ దాంట్లో వేలు పెట్టడం? అసలు నువ్వెవడివి? తమిళోడివా? తెలుగోడివా, కన్నడోడివా? నీ ఊరు ఏది? నీ కథ ఏంటి? ప్రతీ ఊర్లో, ప్రతీ ఇష్యూలో దూరి జడ్జిమెంట్స్ ఇవ్వడానికి నువ్వేమైనా కలెక్టర్‌వా దేశ ప్రధానివా?ఎక్కడ చూసినా నువ్వే, ఏ విషయం వచ్చినా నువ్వే, నీ బతుక్కి పని లేకపోతే చూసుకో, కానీ అందరి విషయాల్లో దూరి హీరోలా ఫీలవ్వకు. ముందు నీ అడ్రస్ నువ్వు తెలుసుకో, తర్వాత ప్రపంచాన్ని మార్చే ప్రయత్నం చెయ్.’ అంటూ ట్వీట్ చేశారు. దీనిపై నెటిజన్లు కొందరు బండ్ల గణేష్‌కు సపోర్ట్ చేస్తూ కామెంట్స్ చేస్తున్నారు.

## అరుణాచలం బాలికపై గ్యాంగ్ రేప్

**హైదరాబాద్ :** అరుణాచల గిరి ప్రదక్షిణ బాటలో కేవలం ఒక రోజు వ్యవధిలోనే ఇద్దరు యువతులపై ఒకే దండగుల ముఠా అత్యంత అమానుషంగా సామూహిక అత్యాచారానికి పాల్పడింది. మే 30న ఒక వివాహితపై, ఆ మరుసటి రోజు మే 31న మరో 23 ఏళ్ల యువతిపై మారణాయుధాలతో దాడి చేసి, సమీపంలోని అటవీ ప్రాంతంలోకి లాక్కెళ్లి ఈ ఘాతుకానికి ఒడిగట్టారు. అంతటితో ఆగకుండా బాధితులను నగ్నంగా వీడియోలు తీసి, డబ్బుల కోసం బ్లాక్‌మెయిల్ చేయడం, నగలు దోచుకోవడం వంటి దారుణాలు భక్తుల భద్రత ఏ స్థాయిలో ఉందో అద్దం పడుతోంది. పోలీసులు ఈ కేసులో ఇప్పటివరకు 8 మందిని అరెస్ట్ చేసినప్పటికీ, పవిత్ర క్షేత్రంలో ఇలాంటి నేరాలు జరగడం తీవ్ర కలకలం రేపుతోంది.గడిచిన కొన్నేళ్లుగా అరుణాచలానికి వచ్చే భక్తుల సంఖ్య లక్షల కు చేరింది. ముఖ్యంగా ప్రతి పౌర్ణమికి గిరి ప్రదక్షిణ చేసేందుకు భక్తులు పోటెత్తుతున్నారు. అయితే, దానికి అనుగుణంగా స్థానిక యంత్రాంగం మౌలిక వసతులు కానీ, సీసీటీవీ కెమెరాల నిఘా కానీ, తగినంత పోలీసు బలగాలను కానీ ఏర్పాటు చేయడంలో పూర్తిగా విఫలమైందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. 14 కిలోమీటర్ల పొడవైన గిరి ప్రదక్షిణ మార్గంలో కొన్ని ప్రాంతాలు, బైపాస్ రోడ్లు రాత్రి వేళల్లో పూర్తి చీకటి మయంగా మారుతున్నాయి. ఈ అంధకారాన్నే ఆసరాగా చేసుకుని స్థానిక జులాయిలు, గంజాయి ముఠాలు భక్తులను టార్గెట్ చేస్తున్నాయి.అరుణాచలానికి వచ్చే భక్తులలో అత్యధిక శాతం ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక వంటి ఇతర రాష్ట్రాల నుంచే వస్తున్నారు. స్థానిక భాష రాకపోవడం ఇతర రాష్ట్రాల భక్తులకు ఒక పెద్ద శాపంగా మారుతోంది. గిరి ప్రదక్షిణ దారిలో ఆటో డ్రైవర్లు, లాడ్జీల నిర్వాహకులు, చిరువ్యాపారులు భక్తులను నిలువునా దోచుకుంటున్నా ప్రశ్నించే నాథుడు కరువయ్యాడు. భాషా సమస్య వల్ల భక్తులు ఏదైనా ఆపద వస్తే స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేయడానికి కూడా వెనుకాడాల్సి వస్తోంది. ఇతర రాష్ట్రాల యాత్రికుల పట్ల స్థానిక సిబ్బంది చూపే ఉపేక్షా భావం వల్లే నేరస్థులకు మరింత ధైర్యం పెరుగుతోందనే ఆరోపణలు గట్టిగా వినిపిస్తున్నాయి.

# అంగన్‌వాడీల్లో జూన్ 12 నుంచి బ్రేక్‌ఫాస్ట్ పథకం..

## చిన్నారుల పోషకాహారానికి తెలంగాణ ప్రభుత్వం మరో అడుగు



**హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్రంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారుల పోషకాహార స్థాయిని మరింత మెరుగుపరిచే లక్ష్యంతో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రవ్యాప్తంగా అంగన్‌వాడీల్లో జూన్ 12 నుంచి బ్రేక్‌ఫాస్ట్ పథకాన్ని ప్రారంభించేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. తొలి దశలో ఆదిలాబాద్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో పైలట్ ప్రాజెక్ట్‌గా ఈ పథకాన్ని అమలు చేయనున్నారు.ఈ పథకం కింద అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే చిన్నారులకు ప్రతిరోజూ ఉప్మా లేదా కిచిడీతో పాటు పాలు అందించనున్నారు. ఇప్పటికే మధ్యాహ్న భోజనం, గుడ్లు, ఇతర పోషకాహార పదార్థాలు అందుతున్న నేపథ్యంలో ఉదయం అల్పాహారం కూడా అందించడం ద్వారా పిల్లల్లో పోషకాహార లోపాన్ని తగ్గించాలని ప్రభుత్వం భావిస్తోంది.రాష్ట్రంలో ముఖ్యంగా గిరిజన, గ్రామీణ ప్రాంతాల్లో చిన్నారుల్లో రక్తహీనత, తక్కువ బరువు, ఎదుగుదల లోపం వంటి సమస్యలను దృష్టిలో ఉంచుకుని ఈ కార్యక్రమాన్ని రూపొందించినట్లు అధికారులు చెబుతున్నారు. ఉదయం పూట ఖాళీ కడుపుతో కేంద్రాలకు వచ్చే చిన్నారులకు పోషకాహారం అందించడం ద్వారా వారి ఆరోగ్యం, ఏకాగ్రత, శారీరక ఎదుగుదల మెరుగుపడుతుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.అయితే ప్రస్తుతం రాష్ట్రంలో నెలకొన్న తీవ్ర ఎండల నేపథ్యంలో అంగన్‌వాడీ కేంద్రాలకు ప్రకటించిన వేసవి సెలవులను జూన్ 10 లేదా 12 వరకు పొడిగించే అంశాన్ని ప్రభుత్వం పరిశీలిస్తోంది. సెలవుల పొడిగింపు నిర్ణయం తీసుకుంటే బ్రేక్‌ఫాస్ట్ పథకం అమలు తేదీలో కూడా మార్పులు జరిగే అవకాశం ఉందని సమాచారం.అంగన్‌వాడీ సేవలను మరింత బలోపేతం చేయడం, చిన్నారులకు నాణ్యమైన పోషకాహారం అందించడం, బాలల ఆరోగ్య సూచీలను మెరుగుపరచడం లక్ష్యంగా ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపడుతోంది. పైలట్ ప్రాజెక్ట్ ఫలితాలను పరిశీలించిన అనంతరం రాష్ట్రంలోని అన్ని అంగన్‌వాడీ కేంద్రాలకు ఈ పథకాన్ని విస్తరించే అవకాశాలు ఉన్నాయని అధికార వర్గాలు పేర్కొంటున్నాయి.

## బిజినెస్

### టాప్‌లో ఇన్ఫోసిస్ బాస్.. విప్రో సీఈఓ వేతనం ఎంతంటే?



భారతదేశంలోని ప్రముఖ ఐటీ సేవల సంస్థల సీఈఓల వేతనాల విషయంలో ఖీ26 ఆర్థిక సంవత్సరంలో కూడా ఇన్ఫోసిస్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సలీల్ పరేఖ్ అగ్రస్థానంలో నిలిచారు. ఆయనకు మొత్తం రూ. 82.6 కోట్ల పారితోషికం లభించింది. దేశంలోని ప్రముఖ ఐటీ కంపెనీల సీఈఓలలో ఇది అత్యధిక వేతనం కావడం విశేషం. కాగా విప్రో సీఈఓ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ 'శ్రీనివాస్ పల్లియా' పారితోషికం తగ్గినప్పటికీ రెండవ స్థానంలో నిలిచారు. బుధవారం విడుదల చేసిన విప్రో వార్షిక నివేదిక ప్రకారం, ఖీ26లో పల్లియా పరిహారం రూ. 49.6 కోట్లుగా ఉంది. ఇది గత ఏడాది రూ. 53.6 కోట్ల కన్నా 7.4% తక్కువ. టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ సీఈఓ కే. కృతివాసన్ ఈ సంవత్సరంలో రూ. 28 కోట్లు అందుకున్నారు. ఇప్పటివరకు తమ పరిహార వివరాలను వెల్లడించిన దేశంలోని ప్రముఖ ఐటీ సేవల సంస్థల అధిపతులలో ఆయన అత్యల్ప వేతనం పొందిన వ్యక్తిగా నిలిచారు. అయితే హెచ్సీఎల్ టెక్నాలజీస్ తన ఖీ26 యాన్యువల్ రిపోర్టును ఇంకా విడుదల చేయలేదు. ఇన్ఫోసిస్ సీఈఓ సలిల్ పరేఖ్ వేతనంలో ప్రధాన భాగం షేర్ల ఆధారిత ప్రోత్సాహకాల నుంచే వచ్చింది. ఆయనకు రూ. 50.75 కోట్ల విలువైన రెస్ట్రిక్టెడ్ స్టాక్ యూనిట్స్ రూ. 23.35 కోట్ల స్టాక్ బేస్డ్ ఇన్సెంటివ్స్ లభించాయి. విప్రో వార్షిక నివేదిక ప్రకారం.. ఖీ26లో శ్రీనివాస్ పల్లియా జీతం, ఇతర అలవెన్సులు రూ. 14.6 కోట్ల నుంచి రూ. 15.5 కోట్లకు పెరిగినప్పటికీ, వేరియబుల్ పే రూ. 14.5 కోట్ల నుంచి రూ. 9.9 కోట్లకు తగ్గడంతో మొత్తం వేతనం కొంత తగ్గింది. అదనంగా.. ఇతర విభాగాల కింద రూ. 23.3 కోట్లు, డిఫర్డ్ కాంపెన్సేషన్ బెనిఫిట్స్ రూపంలో సుమారు రూ. కోటి పొందారు. విప్రో సంస్థ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ రిషాద్ ప్రేమ్‌జీ వేతనం కూడా గణనీయంగా తగ్గింది. ఖీ25లో రూ. 13.8 కోట్లుగా ఉన్న ఆయన పారితోషికం ఖీ26లో రూ. 7.3 కోట్లకు పడిపోయింది. అలాగే వేరియబుల్ పే రూ. 7 కోట్ల నుంచి రూ. 2.2 కోట్లకు తగ్గింది. విప్రో వార్షిక నివేదిక ప్రకారం.. శ్రీనివాస్ పల్లియా, రిషాద్ ప్రేమ్‌జీ ఇద్దరికీ కంపెనీ గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే పెరిగిన సమీకృత నికర లాభంపై 0.35 శాతం కమిషన్ పొందే హక్కు ఉంది. ఇది సంస్థ పనితీరు మెరుగుపడితే వారికి అదనపు ఆదాయం లభించే అవకాశం ఉంది.

# మారుతీ సుజుకీ నుంచి తొలి ఫ్లెక్స్ ఫ్యూయల్ కారు



**ఇంటర్నెట్ డెస్క్:** చమురు దిగుమతులు తగ్గించి, ఇథనాల్ వినియోగాన్ని పెంచాలన్న ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా ఆటోమొబైల్ కంపెనీలు ఫ్లెక్స్ ఫ్యూయల్ వాహనాలను రూపొందిస్తున్నాయి. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని (జూన్ 5) పురస్కరించుకుని హీరో మోటోకార్ప్ రెండు ఫ్లెక్స్ ఫ్యూయల్ మోటార్ సైకిళ్లను బుధవారం లాంచ్ చేయగా.. తాజాగా ప్రముఖ కార్ల తయారీ సంస్థ మారుతీ సుజుకీ తొలి ఫ్లెక్స్‌ఫ్యూయల్ కారు వ్యాగనార్ (ఝొస్త్రశీఅ=)ను పరిచయం చేసింది. కేంద్ర మంత్రులు నితిన్ గడ్కరీ, హర్‌దీప్ సింగ్ పురి ఈ కారును గురువారం ఆవిష్కరించారు. భారతదేశ ఇంధనరంగంలో సరికొత్త అధ్యాయం మొదలైందని మారుతీ సుజుకీ మేనేజింగ్ డైరెక్టర్, సీఈఓ హిసాషీ టకేయుచి ఈసందర్భంగా పేర్కొన్నారు. క్రూడాయిల్ దిగుమతులు తగ్గించుకోవడం, కర్బన ఉద్గారాలు తగ్గించుకోవడం భారత్ ముందున్న రెండు ప్రధాన లక్ష్యాలని వివరించారు. ఈ రెండూ ఫ్లెక్స్ ఫ్యూయల్‌తో సాకారం అవుతాయన్నారు. బయో ఫ్యూయల్, ప్రత్యామ్నాయ ఇంధన వనరుల వైపు మళ్లేలా ఆటోమొబైల్ కంపెనీలకు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ మార్గనిర్దేశం చేశారని చెప్పారు. ఫ్లెక్స్‌ఫ్యూయల్ టెక్నాలజీ వల్ల ఆటోమొబైల్‌కు మాత్రమే కాకుండా రైతులకు, ఇథనాల్ ఉత్పత్తిదారులకూ మేలు చేకూరుతుందన్నారు. ఇందులో భాగంగా మారుతీ సుజుకీ ఆ దిశగా కీలక ముందడుగు వేసిందన్నారు. ఇక ఈ కారు విషయానికొస్తే.. 1.2 లీటర్ పెట్రోల్ ఇంజిన్ కలిగిన ఈ కారు సాధారణ పెట్రోల్‌తో పాటు 85 శాతం వరకు ఇథనాల్ బ్లెండ్ చేసిన జు85 ఫ్యూయల్‌తోనూ నడుస్తుంది. డిజైన్ పరంగా జు20 మోడల్‌ను పోలి ఉంది. ధర, ఇతర వివరాలు వెల్లడించలేదు. అయితే, రూ.8.50 లక్షల వరకు ఉండొచ్చని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఫ్లెక్స్ ఫ్యూయల్ కారు లాంచ్ చేసిన నేపథ్యంలో మారుతీ సుజుకీ కంపెనీ షేర్లు రాణించాయి. ఓ దశలో 1.5 శాతం లాభంతో షేరు విలువ రూ.13,250కి పెరిగాయి. మధ్యాహ్నం 12.50 గంటల సమయానికి దాదాపు ఒక శాతం లాభంతో రూ.13,152 వద్ద ట్రేడవుతోంది.

# షావోమీ నుంచి మిడ్‌రేంజ్ స్మార్ట్‌ఫోన్..



**ఇంటర్నెట్ డెస్క్:** చైనాకు చెందిన ప్రముఖ మొబైల్ తయారీ సంస్థ షావోమీ 17ు స్మార్ట్‌ఫోన్‌ను విడుదల చేసింది. కెమెరా అంటే ఇష్టపడే వారి కోసం లైకా భాగస్వామ్యంతో ట్రిపుల్ కెమెరాను ఇచ్చారు. మీడియాటెక్ డైమెన్సిటీ 8500 అల్ట్రా ప్రాసెసర్, 6500ఎూష్ట్ర బ్యాటరీ, 67ఔ ఫాస్ట్ ఛార్జింగ్ సపోర్టుతో మిడ్‌రేంజ్ సెగ్మెంట్‌లో వచ్చిన స్మార్ట్‌ఫోన్ విశేషాలివీ.. 6.59 అంగుళాల 1.5ఖ అమోలెడ్ డిస్‌ప్లేతో వస్తోంది. 120ఒఆ రిఫ్రెష్ రేటు, 3500 నిట్స్ పీక్‌బ్రైట్‌నెస్ ఉంది. మీడియాటెక్ డైమెన్సిటీ 8500 అల్ట్రా ప్రాసెసర్ ఇచ్చారు. ఆండ్రాయిడ్ 16 ఆధారిత హైపర్‌ఓఎస్ 3తో పనిచేస్తుంది. ఫోన్ వెనుక వైపు 50 ఎంపీ లైట్ ఫ్యూజియన్ 800 ప్రధాన కెమెరాం 50 ఎంపీ పెరిస్కోప్ టెలిఫొటో కెమెరాం 12 ఎంపీ అల్ట్రా వైడ్ యాంగిల్ కెమెరా ఇచ్చారు. ముందు వైపు 32 ఎంపీ సెల్ఫీ కెమెరా ఇచ్చారు. బ్లూటూత్ 6.0, వైఫై 7 వంటి కనెక్టివిటీ సదుపాయాలు ఉన్నాయి. ఐపీ68 రేటింగ్ ఉంది. కార్నింగ్ గొరిల్లా గ్లాస్ 7ఱ ప్రొటెక్షన్‌తో వస్తోంది. 6,500ఎూష్ట్ర సిలికాన్ కార్బన్ బ్యాటరీ, 67ఔ ఫాస్ట్ ఛార్జింగ్ం 22.5ఔ రివర్స్ ఛార్జింగ్ సదుపాయం ఉంది. ధర విషయానికొస్తే.. శఱఖశీఎఱ 17ు రెండు వేరియంట్లలో లభిస్తుంది. 12+దీ ం 256+దీ వేరియంట్ ధర రూ.59,999, 12+దీం512+దీ వేరియంట్ ధర రూ.64,999గా కంపెనీ నిర్ణయించింది. జూన్ 10 నుంచి షావోమీ వెబ్‌సైట్, అమెజాన్, సంబంధిత రిటైల్ స్టోర్‌లలో ఈ స్మార్ట్‌ఫోన్లను విక్రయించనున్నారు. పరిచయ ఆఫర్ కింద హెచ్‌డీఎఫ్‌సీ, ఎస్‌బీఐ, అమెరికన్ ఎక్స్‌ప్రెస్, ఐసీఐసీఐ బ్యాంకు కార్డు హోల్డర్స్‌కు రూ.5 వేల వరకు ఇన్‌స్టంట్ డిస్కౌంట్ లభిస్తుంది. లేదా ఎక్స్ఛేంజ్ బోనస్ కింద రూ.5 వేల వరకు ఆఫర్ ఉంది. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు హోల్డర్స్‌కు అదనంగా రూ.5 వేల వరకు క్యాష్‌బాక్‌ను కంపెనీ ఆఫర్ చేస్తోంది. 18 నెలల నో కాస్ట్ ఈఎంఐ ఆప్షన్ కూడా ఉంది. ఏడాదిలోపు 60 శాతం వరకు బైబ్యాక్‌ను కూడా ఆఫర్ చేస్తోంది. నాలుగు నెలల స్పాటీఫై ప్రీమియం, మూడు నెలల యూట్యూబ్ ప్రీమియం, గూగుల్ ఏఐ ప్రో సదుపాయాలను ఉచితంగా అందిస్తోంది.

## స్పోర్ట్స్

# టీమిండియాలోకి కొత్త ముఖం.. కన్ఫర్మ్ చేసిన కోచ్



మరో రెండు రోజుల్లో (జూన్ 6) ఆఫ్ఘనిస్తాన్‌తో జరుగబోయే ఏకైక టెస్ట్ మ్యాచ్ (ముల్లాన్‌పూర్) కోసం టీమిండియా సర్వం సిద్ధం చేసుకుంది. ఈ మ్యాచ్‌లో భారత్ తరఫున ఓ యువ ఆటగాడు అరంగేట్రం చేసే అవకాశాలు బలంగా కనిపిస్తున్నాయి. టీమిండియా సహాయ కోచ్ ర్యాన్ టెన్ డస్కటే ప్రీ మ్యాచ్ ప్రెస్ కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతూ.. యువ స్పిన్నర్లు హర్ష్ దూబే, మానవ్ సుతార్‌లో ఎవరో ఒకరికి తుది జట్టులో చోటు దక్కవచ్చని సంకేతాలు ఇచ్చాడు. దీంతో వీరిలో ఒకరు టెస్టు క్యాప్ అందుకోవడం దాదాపు ఖాయంగా కనిపిస్తోంది. ముల్లాన్‌పూర్ పిచ్ స్పిన్నర్లకు అనుకూలంగా ఉండే అవకాశముండటంతో భారత్ ముగ్గురు స్పిన్నర్లతో బరిలోకి దిగే అవకాశం ఉంది. ప్రధాన స్పిన్నర్‌గా కుల్దీప్ యాదవ్, రెండో స్పిన్నర్‌గా ఆల్‌రౌండర్ వాషింగ్టన్ సుందర్ బరిలోకి దిగడం దాదాపుగా ఖాయం కాగా.. మూడో స్పిన్నర్ స్థానం? కోసం హర్ష్, సుతార్ మధ్య పోటీ నెలకొన్నట్లు తెలుస్తోంది. పేసర్లుగా మొహమ్మద్ సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ పేర్లు ఖరారయ్యాయి. బుమ్రా గైర్హాజరీలో సిరాజ్ పేస్ విభాగానికి నాయకత్వం వహిస్తాడు. పేస్ బౌలింగ్ ఆల్‌రౌండర్‌గా నితీశ్ రెడ్డి బరిలోకి దిగడం కూడా ఖయంగా తెలుస్తోంది. బ్యాటింగ్ విషయానికొస్తే.. శుభ్‌మన్ గిల్, యశస్వి జైస్వాల్, సాయి సుదర్శన్, కేఎల్ రాహుల్, రిషబ్ పంత్ పేర్లు దాదాపుగా ఖరారయ్యాయి. మేనేజ్‌మెంట్ ఒకవేళ మరో స్పెషలిస్ట్ బ్యాటర్‌తో బరిలోకి దిగాలని భావిస్తే.. నితీశ్‌ను పక్కన పెట్టి ధృవ్ జురెల్‌కు అవకాశం ఇవ్వవచ్చు.

### నెంబర్ వన్ చేతిలో మళ్లీ ఓడిన పీవీ సింధు.. ఇండోనేషియా ఓపెన్ నుంచి ఔట్



**జకార్తా**




ఒలింపిక్ మెడలిస్ట్ పీవీ సింధు ఇండోనేషియన్ ఓపెన్‌లో ఇవాళ ఓటమి పాలైంది. వరల్డ్ నెంబర్ వన్ ప్లేయర్ ఆన్ సే యంగ్ చేతిలో ఆమ పరాజయాన్ని చూవిచూసింది. 17-21, 14-21 స్కోరుతో దక్షిణ కొరియా క్రీడాకారిణి విజయాన్ని నమోదు చేసింది. అయితే ఇటీవల వరుసగా రెండోసారి ఆన్ సే యంగ్ చేతిలో పీవీ సింధు ఓడింది. గత వారం సింగపూర్ ఓపెన్ క్వార్టర్స్‌లోనూ సింధు ఓటమి పాలైన విషయం తెలిసిందే. అయితే ఇప్పటి వరకు ఆన్ సే యంగ్, సింధు మధ్య 10 మ్యాచ్‌లు జరిగాయి. అన్నింటిలోనూ సింధు ఓడింది. ఇప్పటి వరకు ఆన్‌పై సింధు విక్టరీ నమోదు చేయకపోవడం గమనార్హం. ఇవాళ జరిగిన రౌండ్-16 మ్యాచ్‌లో తొలి గేమ్ ఆసక్తికరంగా సాగింది. ఓ దశలో ఇద్దరూ 10-10 స్కోరుతో సమంగా నిలిచారు. కొరియన్ ప్లేయర్‌ను కాసేపు వత్తిడిలో పెట్టింది సింధు. ఆ తర్వాత 15-14 లీడ్ సాధించింది. కానీ ఆన్ దూకుడు ఆటతో సింధు వెనుకబడింది. తొలి గేమ్ చివరలో 41 షాట్ల ర్యాలీ ఆడారు. ఆ తర్వాత ఓపెనింగ్ గేమ్‌ను కొరియన్ క్రీడాకారిణి సొంతం చేసుకున్నది. రెండో గేమ్‌లోనూ ఆన్ ఈజీగా విజయాన్ని నమోదు చేసింది.

### ఆఫ్ఘనిస్తాన్‌తో వన్డే సిరీస్‌కు విరాట్ కోహ్లీ దూరం



**ముంబై:** ఆఫ్ఘనిస్తాన్‌తో జరగనున్న వన్డే సిరీస్‌కు విరాట్ కోహ్లీ(ఎఱతీఎ ఖశీష్ట్రశ్రీఱ) దూరం కానున్నాడు. అతను తొడకండరాల నొప్పితో బాధపడుతున్నట్లు తెలిసింది. ఇటీవల ముగిసిన ఐపీఎల్ టోర్నీలో.. ఆర్సీబీ బ్యాటర్ విరాట్ కోహ్లీ అద్భుత ప్రదర్శన ఇచ్చిన విషయం తెలిసిందే. అయితే జూన్ 13వ తేదీ నుంచి ఆఫ్ఘనిస్తాన్‌తో జరగనున్న వన్డే సిరీస్‌కు కోహ్లీని ఎంపిక చేయడం లేదని తెలిసింది. తొడకండరాల నొప్పి వల్ల అతను వన్డే సిరీస్ ఆడకపోవచ్చు అని బీసీసీఐ అధికారి ఒకరు తెలిపారు. 37 ఏళ్ల కోహ్లీ.. ఈ యేటి ఐపీఎల్‌లో 675 రన్స్ చేసి తన ఫిట్‌నెస్ చాటుకున్నాడు. ఈ సీజన్‌లో అతను ఓ సెంచరీ, అయిదు హాఫ్ సెంచరీలు కొట్టాడు. అయితే ఆఫ్ఘన్‌తో సిరీస్‌కు అతను అందుబాటులో లేకపోవడం భారత జట్టుకు లోటే అవుతుంది. ఫిట్‌నెస్‌లో అత్యున్నత ప్రమాణాలు పాటిస్తున్న అతను వన్డే సిరీస్ మిస్ కావడం చాలా అరుదైన అంశం. అయితే రోహిత్ శర్మ ఈ సిరీస్‌కు అందుబాటులో ఉంటాడో లేదో ఇంకా తెలియదు. ఐపీఎల్‌లో రోహిత్‌కు కూడా తొడకండరాలు పట్టేసిన విషయం తెలిసిందే. అయినా అతన్ని భారత జట్టుకు తీసుకున్నారు. టెస్టు క్రికెట్ నుంచి రిటైర్మెంట్ తీసుకున్న కోహ్లీ, రోహిత్‌లు.. వన్డేలపై దృష్టి పెట్టారు. అయితే వచ్చే ఏడాది నవంబర్‌లో దక్షిణాఫ్రికాలో జరగనున్న వన్డే వరల్డ్‌కప్‌లో ఆ ఇద్దరూ ఆడుతారేమో అన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఇక ఆఫ్ఘనిస్తాన్‌తో లక్నోలో 17న రెండో వన్డే, చెన్నైలో 20న మూడో వన్డే జరగనున్నది.

# 'పెద్ది' మూవీ రివ్యూ అండ్ రేటింగ్

**టైటిల్ : పెద్ది**
**నటీనటులు: రామ్ చరణ్, జాన్వీ కపూర్, జగపతి బాబు, శివరాజ్ కుమార్, దివ్యేందు శర్మ, బోమన్ ఇరానీ తదితరులు**
**నిర్మాత: సతీష్ కిలారు**
**సమర్పణ: మైత్రి మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్**
**రచన-దర్శకత్వం: బుచ్చిబాబు**
**సంగీతం: ఏఆర్ రెహమాన్**
**సినిమాటోగ్రఫీ: ఆర్.రత్నవేలు**
**ఎడిటింగ్: నవీన్ నూలి**
**విడుదల తేది: జూన్ 4, 2026**

గ్లింప్స్‌తోనే అంచనాలు పెంచేసిన చిత్రం 'పెద్ది'. గేమ్ ఛేంజర్ లాంటి డిజాస్టర్ తర్వాత రామ్ చరణ్ నుంచి వస్తున్న పాన్ ఇండియా చిత్రమిది. ఉప్పెన లాంటి బ్లాక్ బస్టర్ తర్వాత ఐదేళ్ల గ్యాప్‌తో బుచ్చిబాబు తీసిన సినిమా కూడా ఇదే. చాలా కాలం తర్వాత ఏఆర్ రెహమాన్ సంగీతం అదించిన తెలుగు చిత్రం ఇదే కావడం మరో ప్రత్యేకం. ఇప్పటికే రిలీజ్ అయిన ప్రచార చిత్రాలు సినిమాపై భారీ అంచనాలను పెంచేసింది. మరి ఆ అంచనాలకు, ఆసక్తికి దీటుగా ఈ చిత్రం ఉందా? ప్రేక్షకులను ఏ మేరకు మెప్పించింది? రివ్యూలో చూద్దాం.

**కథేంటంటే..**

1990 నేపథ్యంలో సాగే కథ ఇది. ఆంధ్రప్రదేశ్‌లోని విజయనగరంలో కొండ కింద ఓ ఊరు ఉంటుంది. అక్కడ 450 కుటుంబాలు, 1800 మంది జనాభా ఉన్నా.. ఆ ఊరికి గుర్తింపే ఉండదు. ఆ ఊర్లో రైల్వే స్టేషన్ ఏర్పాటు చేస్తే గుర్తింపుతో పాటు కాలి నడక ప్రయాణం తప్పుతుందని, అదే ఊరికి చెందిన అప్పల సూరి(జగపతిబాబు) 30 ఏళ్లుగా ప్రయత్నాలు చేస్తూనే ఉంటాడు. మరోవైపు ఆ ఊరికి చెందిన యువకుడు పెద్ది(పెద్ది) కూలీ పని చేస్తూ.. డబ్బుల కోసం క్రికెట్ ఆడుతుంటాడు. ఆరు బంతులకు ఆరు సిక్సులు కొట్టడం ఆయన స్పెషాలిటీ. క్రికెట్‌లో విజయనగరం యువత మొత్తానికి ఫేవరేట్ అయిన పెద్ది..ఓ కారణంగా ఆ ఆటను వదిలేసి ప్రాణాలను పణంగా పెట్టి కుస్తీ నేర్చుకుంటాడు. గౌర్నాయుడు(శివరాజ్‌కుమార్) శిక్షణలో కుస్తీ పోటీల్లో నేషనల్ వరకు వెళ్తాడు. మరి నేషనల్ పోటీల్లో పెద్ది గెలిచాడా లేదా? తనకు ఎంతో ఇష్టమైన క్రికెట్ ఆటను ఎందుకు వదుకోవాల్సి వచ్చింది? కుస్తీ, క్రికెట్‌తో పాటు మరో ఆట కూడా ఎందుకు ఆడాల్సి వచ్చింది? ఆ ఆట ఏంటి? అసలు పెద్ది లక్ష్యం ఏంటి? అది నెరవేరిందా లేదా? ఈ కథలో అచ్చీయమ్మ( జాన్వీ కపూర్), రామ్ బుజ్జి( దివ్యేందు శర్మ) పాత్రలు ఏంటి అనేది తెలియాలంటే సినిమా చూడాల్సిందే.

**ఎలా ఉందంటే...**

గుర్తింపు కోసం ఓ యువకుడు చేసే క్రీడా పోరాటమే ఈ పెద్ది కథ. దర్శకుడు బుచ్చిబాబు స్పోర్ట్స్ బ్యాక్‌డ్రాప్‌లో ఓ ఎమోషనల్ స్టోరీ రాసుకున్నాడు. స్పోర్ట్స్ డ్రామా అయినప్పటికీ ఈ కథలో ఓ ప్రత్యేకత ఉంది. హీరో ఒక ఆటకే పరిమితం కాడు. క్రికెట్‌తో తెరపై ఎంట్రీ ఇచ్చి, కుస్తీతో ఆకట్టుకొని, అథ్లెట్‌గా ప్రేక్షకుల హృదయాలను గెలుస్తాడు. మూడు విభిన్నమైన క్రీడల్నీ తీసుకున్న బుచ్చి బాబు.. వీటి మధ్యలో ఓ ఎమోషనల్ కథ చెప్పాడు. ఆ కథ ఊహకందేలా సాగడమే ఇక్కడ కొంతవరకు మైనస్. అయితే రామ్ చరణ్ నటన, రెహమాన్ నేపథ్య సంగీతం ఆ మైనస్‌ని కొంతవరకు కప్పిపుచ్చాయనే చెప్పాలి.

2016లో కథ ప్రారంభం అవుతుంది. 140 కోట్ల జనాభా ఉన్న భారత్‌కి కేవలం 2 ఒలింపిక్స్ పథకాలే రావడంతో క్రీడా శాఖ మంత్రి అధికారులపై సీరియస్ అవ్వడం.. వచ్చే పోటీల్లోపు మెరికాల్లాంటి కుర్రాళ్లను తయారు చెయమని ఆదేశించడం.. ఓ అధికారి(బోమన్ ఇరానీ) విజయనగరం రావడం.. అక్కడ పెద్ది పేరు విని..అతని గురించి తెలుసుకునేందుకు ఆ ఊరికి చెందిన ఓ వ్యక్తితో కలిసి ప్రయాణం చేసినప్పటి నుంచి అసలు కథ ప్రారంభం అవుతుంది. ఆ ఊరి వ్యక్తి పెద్దికి భారీ ఎలివేషన్ ఇస్తూ.. స్టోరీని ప్రారంభిస్తాడు. అయితే కేజీయఫ్ తర్వాత ఇలా హీరో కథని ఎలివేషన్ ఇస్తూ, ముక్కలు ముక్కలుగా చెప్పడం రొటీన్‌గా మారింది. అందుకే పెద్ది ప్రారంభం అంత ఆసక్తికరంగా అనిపించదు. ఎప్పుడైతే పెద్ది పాత్ర ఎంట్రీ ఇచ్చి గ్రౌండ్‌లో సిక్సర్ కొడతాడో.. అప్పటి నుంచి కథనం ఇంట్రెస్టింగ్‌గా సాగుతుంది. ఒకవైపు పెద్ది క్యారెక్టర్ ఎలా ఉంటుందో చెబుతూనే.. మరోవైపు అప్పల సూరి పాత్ర ద్వారా ఊరి సమస్య చూపించి.. అసలు సంఘర్షణ ఏంటనేది మొదటి నుంచే ప్రేక్షకుడికి అర్థమయ్యేలా చెప్పుకొచ్చాడు. అయితే అచ్చీయమ్మగా జాన్వీ ఎంట్రీ, ఎన్నికల ప్రచారం.. ముద్దు సీన్.. ఇవేవి అంతగా ఆకట్టుకోవు. అసలు కథకు ఈమె పాత్రకు సంబంధమే ఉండదు. జగపతి బాబు పాత్రకు సంబంధించిన సన్నివేశాలు ఎమెషనల్‌గా సాగుతాయి. పోలీస్ స్టేషన్ సీన్‌తో హీరో మెయిన్ ట్రాక్ ఎక్కుతాడు. ఇంటర్వెల్ సీన్ ని దర్శకుడు చక్కగా ప్లాన్ చేశాడు.

ఫస్టాఫ్ మొత్తం పక్కా కమర్షియల్ మీటర్‌లో తీర్చిదిద్దిన బుచ్చిబాబు.. సెకండాఫ్‌ని మాత్రం వాటిని పట్టించుకోకుండా చెప్పాల్సిన పాయింట్‌పై మాత్రమే ఫోకస్ పెట్టాడు. ద్వితియార్థంలో వచ్చే కుస్తీ ఎపిసోడ్స్ అన్ని ఆకట్టుకుంటాయి. ఒకవైపు కుస్తీ పోటీలు జరుగుతుండగానే కీలక మలుపు రావడంతో కథ మరింత రసవత్తరంగా మారుతుంది. ఢిల్లీ ఎపిసోడ్.. ప్రమోషన్స్‌లో చెప్పినంత గొప్పగా ఏమి ఉండదు. కానీ ఊరి గుర్తింపు కోసం హీరో తీసుకునే కఠిన నిర్ణయం మాత్రం హృదయాలను హత్తుకుంటుంది. క్రీడలకు సంబంధించిన ఎపిసోడ్స్ విషయంలో దర్శకుడు చాలా వరకు సినిమాటిక్ లిబర్టీ తీసుకున్నాడు. అయినా కూడా తెరపై సహజంగానే కనిపిస్తాయి. ప్రీక్లైమాక్స్ నుంచి క్లైమాక్స్ వరకు కథనం ఎమోషనల్‌గా సాగుతుంది.

**ఎవరెలా చేశారంటే..**

రామ్ చరణ్ వన్ మ్యాన్ షో ఇది. క్రికెటర్‌గా, కుస్తీ ఆటగాడిగా, అథ్లెట్‌గా మూడు విభిన్నమైన పాత్రలతో కనిపించిన చరణ్..ప్రతి పాత్రలోనూ వేరియేషన్ చూపించి ఆకట్టుకున్నాడు. ఈ సినిమా కోసం చరణ్ పడిన కష్టం ప్రతి ఫ్రేములోనూ కనిపిస్తుంది. అప్పల సూరి పాత్రతో జగపతి బాబు ఒదిగిపోయాడు. అయితే ప్రమోషన్స్‌లో ఇచ్చినంత ఎలివేషన్స్ మాత్రం సినిమాలో లేవు. కుస్తీ గురువు గౌర్నాయుడు పాత్రకు శివరాజ్‌కుమార్ న్యాయం చేశాడు. ఇక అచ్చియమ్మగా జాన్వీ కపూర్ తెరపై కనిపించేంది కాసేపే అయినా తనదైన నటనతో ఆకట్టుకుంది. తెరపై అందంగా కనిపించింది. కొన్ని చోట్ల ఆమె నటన అతిగా అనిపిస్తుంది. అలాగే అసలు కథకి ఆమె పాత్రకు సంబంధమే ఉండదు. హీరోయిన్ అన్నాక కథకు కొంత లింకు చేయాలి అన్నట్లుగా.. కొంతవరకు అలా చూపించారంతే. రామ్ బుజ్జిగా దివ్యేందుతో పాటు మిగిలిన నటీనటులు తమ పాత్రల పరిధిమేర నటించారు. సాంకేతికంగా సినిమా బాగుంది. ఏఆర్ రెహమాన్ నేపథ్య సంగీతం సినిమాకు మరో ప్రధాన బలం. పాటలు బాగున్నాయి. రత్నవేలు సినిమాటోగ్రఫీ సినిమా స్థాయిని పెంచేసింది. ఆర్ట్ డిపార్ట్‌మెంట్ పనితీరు బాగుంది. ఎడిటింగ్ పర్వాలేదు. నిర్మాణ విలువలు బాగున్నాయి.



# రవితేజ ఫ్యాన్స్‌కు గుడ్ న్యూస్.. రాబోతున్న 'ఇరుముడి' పవర్‌ఫుల్ థీమ్ సాంగ్!

మాస్ మహారాజా రవితేజ, డైరెక్టర్ శివ నిర్వాణ కాంబినేషన్‌లో రూపుదిద్దుకుంటున్న మోస్ట్ అవేటెడ్ ప్రాజెక్ట్ 'ఇరుముడి' నుంచి అభిమానులు ఎంతగానో ఎదురుచూస్తున్న ఒక సాలిడ్ అప్‌డేట్ వచ్చేసింది. ఇప్పటికే ఈ మూవీ నుంచి గ్లింప్స్‌ను విడుదల చేయగా.. ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంటుంది. అయితే తాజాగా ఈ సినిమా నుంచి ఒక ప్రత్యేకమైన సాంగ్ అప్‌డేట్‌ను మేకర్స్ సోషల్ మీడియా వేదికగా అధికారికంగా పంచుకున్నారు. గత కొన్ని రోజులుగా అభిమానుల నుంచి వస్తున్న భారీ రిక్వెస్ట్‌లను పరిగణనలోకి తీసుకుని, ఈ సినిమాకు సంబంధించిన పవర్‌ఫుల్ 'ఇరుముడి' థీమ్ సాంగ్‌ను త్వరలోనే విడుదల చేయబోతున్నట్లు చిత్ర బృందం ప్రకటించింది. ఈ పాట 'విల్లాది వీరుడు వీర మణికంఠుడు' అనే పవర్‌ఫుల్ అయ్యప్ప స్వామి భక్తి గీతంగా ఉండబోతోందని తెలుస్తుంది. ఇటీవల విడుదలైన ఈ సినిమా గ్లింప్స్ (ఒష్టవ ఎముళీ శీట ×తీబఎబఎఱ) ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకోగా, ఇందులో రవితేజ ఒక ఎమోషనల్ తండ్రి పాత్రలో సరికొత్త లుక్‌లో కనిపించబోతున్నారు. కూతురి కోసం ఒక తండ్రి పడే తపన, మద్యపానానికి దూరమై అయ్యప్ప దీక్ష స్వీకరించి ఆధ్యాత్మిక మార్గంలో సాగే ఒక ఎమోషనల్ అండ్ యాక్షన్ డ్రామాగా ఈ సినిమా కథాంశం ఉండబోతోంది. ఈ చిత్రంలో రవితేజ సరసన ప్రియా భవానీ శంకర్ నటిస్తుండగా, బేబీ నక్షత్ర రవితేజ కూతురిగా కీలక పాత్ర పోషిస్తోంది. స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ జి.వి. ప్రకాష్ కుమార్ ఈ చిత్రానికి అద్భుతమైన సంగీతాన్ని అందిస్తున్నారు. నవీన్ యెర్నేని, వై. రవిశంకర్ నిర్మిస్తున్న ఈ భారీ చిత్రం ఆగస్టు 2026లో థియేటర్లలోకి రానుంది.

# ప్రశాంత్ నీల్‌కి జూనియర్ ఎన్టీఆర్ బర్త్‌డే విషెస్..

## వైరల్ అవుతున్న పోస్ట్!



ఇండియన్ స్టార్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ పుట్టినరోజు సందర్భంగా అగ్ర కథానాయకుడు జూనియర్ ఎన్టీఆర్ సోషల్ మీడియా వేదికగా ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. ప్రశాంత్ నీల్‌తో ఉన్న సాన్నిహిత్యాన్ని, అలాగే వీరిద్దరి కాంబినేషన్‌లో రాబోయే డ్రాగన్ సినిమాను గుర్తుచేస్తూ.. ఎన్టీఆర్ పెట్టిన పోస్ట్ ఇప్పుడు నెట్టింట వైరల్‌గా మారింది. ఈ ట్వీట్‌లో ఎన్టీఆర్ స్పందిస్తూ.. "పుట్టినరోజు శుభాకాంక్షలు డైరెక్టర్ గారూ.. మీరు చెప్పే కథలంత గొప్పగా ఈ ఏడాది మీకు సాగాలని కోరుకుంటున్నాను. మన కాంబినేషన్‌లో రాబోయే ప్రాజెక్ట్ కోసం, మన భవిష్యత్తు ప్రయాణం కోసం నేను ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను ప్రశాంత్ అంటూ ఎన్టీఆర్ రాసుకొచ్చారు. ఈ పోస్ట్‌లో ప్రశాంత్ నీల్‌ను ఉద్దేశించి ఎన్టీఆర్ కన్నడ పదం 'అవరే' (గారూ) అని సంబోధించడం ఇరు భాషల అభిమానులను విశేషంగా ఆకట్టుకుంటోంది. 'కేజీఎఫ్', 'సలార్' వంటి ఇండస్ట్రీ హిట్ చిత్రాలతో సంచలనం సృష్టించిన ప్రశాంత్ నీల్, ఎన్టీఆర్ కాంబినేషన్‌లో రాబోయే భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్ డ్రాగన్ పై ఇప్పటికే భారీ అంచనాలు ఉన్నాయి. ఈ చిత్రం జూన్ 11న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది.

# యాక్షన్ కింగ్ ఇంట్లో పెళ్లి సందడి .. అర్జున్ సర్జా చిన్న కుమార్తె అంజనా వివాహంపై జోరుగా ప్రచారం




సౌత్ ఇండియన్ సినీ పరిశ్రమలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న యాక్షన్ కింగ్ అర్జున్ సర్జా కుటుంబంలో త్వరలో పెళ్లి బాజాలు మోగనున్నాయనే వార్తలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఆయన చిన్న కుమార్తె అంజనా సర్జా ఈ ఏడాది అక్టోబర్‌లో వివాహ బంధంలోకి అడుగుపెట్టనున్నట్లు ప్రచారం జరుగుతోంది. అయితే ఈ విషయంపై అర్జున్ కుటుంబ సభ్యుల నుంచి ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. కన్నడ చిత్రసీమలో హీరోగా తన ప్రయాణాన్ని ప్రారంభించిన అర్జున్ సర్జా, తెలుగు మరియు తమిళ భాషల్లోనూ ఎన్నో విజయవంతమైన చిత్రాలతో ప్రేక్షకులను అలరించారు. యాక్షన్ హీరోగా ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న ఆయన, ప్రస్తుతం క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా, నిర్మాతగా తన ప్రస్థానాన్ని కొనసాగిస్తున్నారు. ఇక కుటుంబ పరంగా కూడా తన కుమార్తెలకు మంచి భవిష్యత్తు అందించిన తండ్రిగా ప్రశంసలు అందుకుంటున్నారు. తెలుగు వార్తలు అర్జున్ పెద్ద కుమార్తె ఐశ్వర్య సర్జా సినీ రంగంలో నటిగా రాణిస్తుండగా, చిన్న కుమార్తె అంజనా సర్జా మాత్రం పూర్తిగా భిన్నమైన రంగాన్ని ఎంచుకున్నారు. న్యూయార్క్‌లోని ప్రతిష్టాత్మక విద్యాసంస్థ పార్సన్స్ స్కూల్ ఆఫ్ డిజైన్‌లో చదువుకున్న అంజనా ప్రస్తుతం ఫ్యాషన్ డిజైనర్‌గా, వ్యాపారవేత్తగా మంచి గుర్తింపు సంపాదించారు. ఆమె స్థాపించిన 'సా=జీసా' బ్రాండ్ పర్యావరణహిత లగ్జరీ హ్యాండ్‌బ్యాగ్స్ తయారీలో ప్రత్యేక గుర్తింపు పొందింది. పండ్ల వ్యర్థాలు, యాపిల్, పైనాపిల్, కాక్టస్ వంటి సహజ పదార్థాలతో రూపొందించే ఈ బ్యాగ్స్ అంతర్జాతీయ మార్కెట్లో ఆదరణ పొందుతున్నాయి. వ్యక్తిగత జీవితానికి వస్తే, అంజనా గత 13 సంవత్సరాలుగా ఓ అమెరికన్ యువకుడితో ప్రేమలో ఉన్నట్లు తెలుస్తోంది. విదేశాల్లో చదువుకునే సమయంలో ప్రారంభమైన ఈ పరిచయం ప్రేమగా మారి, కాలక్రమేణా మరింత బలపడింది. గత ఏడాది ఇటలీలోని అందమైన పర్యాటక ప్రాంతం లేక్ కోమోలో కుటుంబ సభ్యుల సమక్షంలో వీరి నిశ్చితార్థం జరిగినట్లు సమాచారం. ఈ వేడుకను అత్యంత ప్రైవేట్‌గా నిర్వహించినట్లు అప్పట్లో వార్తలు వచ్చాయి. ప్రస్తుతం సోషల్ మీడియాలో వినిపిస్తున్న కథనాల ప్రకారం, అంజనా మరియు ఆమె కాబోయే జీవిత భాగస్వామి అక్టోబర్ నెలలో వివాహం చేసుకోనున్నారని ప్రచారం జరుగుతోంది. ఇప్పటికే పెళ్లి ఏర్పాట్లు కూడా ప్రారంభమైనట్లు కొన్ని కథనాలు పేర్కొంటున్నాయి. అయితే ఈ వార్తలపై అర్జున్ సర్జా కుటుంబం నుంచి ఎలాంటి అధికారిక క్లారిటీ రాలేదు.

Printed Published Edited and Owned by Chegonda Ravikumar Yadav.Printed at Sri Laxmi Printing Press H.NO.4_6_157 Peddapalli Pin co.505172 State Telangana
TITLE CODE:TELTEL02040 EDITOR: Chegonda Ravikumar Yadav Contact Number.8008817828. Email.agnidharanews@gmail.com http://www.agnidharanews.com